# సూర్య

www.suryaa.com

17వ వసంతంలోకి

## నల్గొండ-యాదాద్రి-సూర్యాపేట

మంగళవారం 16, జూలై 2024 పేజీలు - 8


## శివాలయంలో ఉత్సవ సేవ



యాదగిరి కొండ, మేజర్‌న్యూస్ : యాదగిరిగుట్ట పుణ్యక్షేత్రంలో సోమవారం వేకువ జామున సుప్రభాతంతో మొదలై నిత్యారాధనలతో పాటు ప్రత్యేక అర్చనలు చేపట్టారు. ఆర్జిత సేవ రాత్రి ప్రతిష్ట మూర్తులకు ఆరాధన సహస్రనామార్చన నిర్వహించారు. అనుబంధంగా కొనసాగుతున్న మందిరంలో రామలింగేశ్వరుని కొలుస్తూ అభిషేకం అర్చనలు, రుద్రహెూమం నిర్వహించారు. పాత గుట్ట ఆలయంలో లక్ష్మీ నరసింహ స్వామిని ఆరాధిస్తూ నిత్య ఆరాధనతో పాటు కళ్యాణోత్సవ పర్వాలు నిర్వహించారు. రాత్రి ఏడు గంటల 30 నిమిషాలకు అర్చన రాత్రి ఎనిమిది గంటల పదిహేను నిమిషాలకు దర్శనాలు ప్రారంభం 9 గంటలకు ఆగింపు అనగా నివేదన తదుపరి ద్వారబంధన. సోమవారం వివిధ కైంకర్యాలలో వచ్చిన ఆదాయం 17,50,276.

## 'ఇంటింటా ఇన్నోవేషన్' గోడపత్రికను ఆవిష్కరించిన కలెక్టర్



నల్గొండ జిల్లా బ్యూరో

గ్రామీణ ప్రాంత ఆవిష్కర్తలకు సాధికారత కల్పించడంలో భాగంగా తెలంగాణ రాష్ట్ర ఇన్నోవేషన్ సెల్ ఆధ్వర్యంలో రూపొందించిన 'ఇంటింటా ఇన్నోవేషన్' గోడపత్రికను జిల్లా కలెక్టర్ సి. నారాయణ రెడ్డి సోమవారం జిల్లా కలెక్టర్ కార్యాలయంలోని సమావేశ మందిరంలో ఆవిష్కరించారు. ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ మాట్లాడుతూ గ్రామీణ ప్రాంతాలలో నూతన ఆవిష్కరణలను ప్రోత్సహించాలన్న ఉద్దేశంతో తెలంగాణ రాష్ట్ర ఇన్నోవేషన్ సెల్ ప్రతి సంవత్సరంలాగే ఈ సంవత్సరం సైతం నూతన ఆవిష్కరణల దరఖాస్తులను ఆహ్వానిస్తున్నట్లు తెలిపారు. ఇందులో భాగంగా ఆవిష్కర్తలు ఆగస్టు 3లోగా నూతన ఆవిష్కరణలకు సంబంధించిన చిత్రాలు, వీడియోలను సెల్ నెం. 9100678543 కి వాట్సాప్ ద్వారా పంపించాలని ఆయన కోరారు. ఆవిష్కర్త పేరు వయస్సుతో పాటు వృత్తి, గ్రామము, మండలం, జిల్లా, ఆవిష్కరణ పేరు, ఆవిష్కరణకు సంబంధించిన వివరణ 100 పదాలతో రాసి పంపించాలని, అలాగే ఆవిష్కరణకు సంబంధించిన నాలుగు ఫోటోలను, రెండు నిమిషాల వీడియోను పైన పేర్కొన్న నెంబర్‌కి స్కాన్ చేసి అప్లై చేయాలని ఆయన వెల్లడించారు. స్థానిక సంస్థల అదనపు కలెక్టర్ టి. పూర్ణచంద్ర, అదనపు కలెక్టర్ జె. శ్రీనివాస్, జిల్లా రెవిన్యూ అధికారి డి. రాజ్యలక్ష్మి, స్పెషల్ కలెక్టర్ నటరాజ్, డిపిఓ మురళీ, ఇంటింటా ఇన్నోవేషన్ నల్గొండ జిల్లా కో-ఆర్డినేటర్ మాలోతు అఖిల్ తదితరులు పాల్గొన్నారు.

## ప్రజల సమస్యలకు అధిక ప్రాధాన్యత ఇవ్వాలి


### - కలెక్టర్ హనుమంత్ కె.జండగే



భువనగిరి మేజర్‌న్యూస్:ప్రజావాణీ కార్యక్రమములో భాగంగా సోమవారం జిల్లా కలెక్టరేట్‌లో జరిగిన ప్రజావాణీ కార్యక్రమములో వచ్చిన ధరఖాస్తులను వెంటనే అధిక ప్రాధాన్యత ఇచ్చి పరిష్కరించాలని జిల్లా కలెక్టర్ హనుంత్ కే.జండగే అధికారులను ఆదేశించారు.ప్రజావాణీలో 65 ఫిర్యాదులు ప్రజల నుండి వచ్చినాయని తెల్పారు.అందులో రెవిన్యూ శాఖ నుండి-50,ఎస్.సి సంక్షేమ శాఖ నుండి-2,మహిళ శిశు సంక్షేమ శాఖ నుండి-3,వ్యవసాయ శాఖ నుండి-2,జిల్లా పరిషత్,సరిశ్రమల నుండి,ఉపాధి కల్పన,సర్వే ల్యాండ్ రికార్డు శాఖ,భువనగిరి మున్సిపాలిటి నుండి ,పౌరసరఫరాల నుండి,జిల్లాగ్రామీణాబివృద్ది శాఖ నుండి,గృహ నిర్మాణ శాఖ నుండి ఒక్కోక్కటి చొప్పున వచ్చినట్టు తెల్పారు.ఈ కార్యక్రమములో రెవిన్యూ ఆదనపు కలెక్టర్ పి.బెన్ షాలోమ్,స్దానిక సంస్దల ఆదనపు కలెక్టర్ గంగాధర్,జిల్లా పరిషత్ సిఈవో శోభారాణి,స్పెషల్ డిప్యూటి కలెక్టర్ జయశ్రీ,కలెక్టరేట్ సూపరింటెండెంట్ సార్ద సింహ్మారెడ్డి,జిల్లా అధికారులు పాల్గోన్నారు.

## యాదాద్రి కొండ చుట్టూ గిరిప్రదక్షిణలో పాల్గొన్న ప్రభుత్వ విప్ బీర్ల ఐలయ్య





యాదగిరిగుట్ట, మేజర్‌న్యూస్ : తెలంగాణ ప్రసిద్ధ పుణ్యక్షేత్రమైన పంచనారసింహుని ఆలయంలో సోమవారం యాదాద్రి కొండ చుట్టూ సామూహిక గిరి ప్రదక్షిణ కార్యక్రమంలో ప్రభుత్వ విప్ బీర్ల ఐలయ్య పాల్గొన్నారు. ఆలయ ఈవోభాస్కర్ రావు, చైర్మన్ నరసింహమూర్తి, పెద్ద సంఖ్యలో పాల్గొన్న భక్తులు మొదటగా శ్రీలక్ష్మీనరసింహ స్వామి జన్మ నక్షత్రం స్వాతి సందర్భంగావైకుంఠ ద్వారం (మెట్లదారి) వద్ద పూజలు నిర్వహించిన, ఆలయ అర్చకులు, స్థానికులు వందలాది మంది భక్తులతో కొండ చుట్టూ నారసింహుని నామస్మరణతో, జైనరసింహ లక్ష్మీ నారసింహ అంటూ, భక్తులు, స్థానికులు సామూహిక గిరి ప్రదక్షిణ చేపట్టారు. గిరి ప్రదక్షిణ అనంతరం స్వామి వారిని దర్శించుకుని ప్రత్యేక పూజల్లో పాల్గొన్నారు స్థానిక ఎమ్మెల్యే బీర్ల ఐలయ్య ఆయనకు ఆలయ సంప్రదాయ ప్రకారం స్వాగతం పలికి ప్రత్యేక ఆశీర్వచనాలు, అర్చకులు అందజేశారు.అదేవిధంగా ప్రభుత్వ విప్ బీర్ల ఐలయ్య వనమహెూత్సవం కార్యక్రమంలో భాగంగా కొండ కింద వ్రత మండపం వద్ద మొక్కలునాటారు.

## కోదాడ కోర్టు ఏజీపీగా సంపెట సుధాకర్



కోదాడ, మేజర్ న్యూస్ : కోదాడ కోర్టు ఏజీపీగా సంపెట సుధాకర్ నియమితులయ్యారు. ప్రభుత్వం ఇందుకు సంబంధించిన ఉత్తర్వులను వెలువరించింది. కొమరబండకు చెందిన సంపెట సుధాకర్ మాట్లాడుతూ తాను 2007 నుంచి కోదాడ కోర్టులో న్యాయవాద వృత్తిలో సేవలందిస్తున్నట్లు పేర్కొన్నారు. తాను ఏజీపీగా నియమించబడేందుకు సహకరించిన మంత్రి ఉత్తమ్, ఎమ్మెల్యే పద్మావతి దంపతులకు కృతజ్ఞతలు తెలిపారు.

## పరిమితికి మించి మద్యం అమ్మితే వైన్ షాపులను సీజ్ చేస్తాం

### - డిఎస్పీ కె.శివరాంరెడ్డి - చండూరు సర్కిల్‌లోని ఎస్ఐలకు వైన్ షాప్ యజమానులకు అత్వసర సమావేశం



మునుగోడు, మేజర్‌న్యూస్ : పరిమితికి మించి మద్యం అమ్మితే వైన్ షాపులను సీజ్ చేస్తామని నల్గొండ డిఎస్పి కె.శివరాంరెడ్డి అన్నారు.సోమవారం చండూరు సర్కిల్ కార్యాలయాన్ని ఆకస్మిక తనిఖీ చేశారు. అనంతరం సర్కిల్ కార్యాలయంలో చండూరు, మునుగోడు, గట్టుప్పల్ మండలాల చెందిన ఎస్ఐలతో, కలిసి వైన్ షాపు యజమానులకు అవగాహన సదస్సు నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ఎట్టి పరిస్థితుల్లోనూ వైన్ షాపు యజమానులు బెల్ట్ షాపు నిర్వాహకులకు మద్యం అమ్మరాదన్నారు. పరిమితికి మించి ఎవరికి మద్యం ఇవ్వకూడదన్నారు.ఒకవేళ ఇచ్చినచో వైన్ షాప్ యజమానులపై కేసులు నమోదు చేస్తామని హెచ్చరించారు. బెల్ట్ షాపు నిర్వాహకులపై ఉక్కు పాదం మోపాలన్నారు. ఎవరిని కూడా ఉపేక్షించేది లేదన్నారు. గంజాయి మత్తు పదార్థాలకు యువత ప్రభావితం కాకుండా మండల కేంద్రాల్లో అవగాహన సదస్సులు నిర్వహించాలని సూచించారు. ఈ కార్యక్రమంలో చండూరు సిఐ వెంకటయ్య, చండూర్ ఎస్సై ఉప్పు సురేష్, గట్టుప్పల్ ఎస్సై గుత్తా వెంకటరెడ్డి, మునుగోడు ఎస్ఐ చందా వెంకటేశ్వర్లు వైన్ షాప్ యజమానులు సిబ్బంది పాల్గొన్నారు.

సూర్య



# అక్రమ అరెస్టులతో ఉద్యమాన్ని ఆపలేరు

## – బిఎస్ఎఫ్ఐ రాష్ట్ర కార్యదర్శి రణపంగ శ్రవణ్



పెన్‌పహాడ్, మేజర్‌న్యూస్ : అక్రమ అరెస్టులతో ఉద్యమాన్ని ఆపలేరని బిఎస్ఎఫ్ఐ రాష్ట్ర కార్యదర్శి రణపంగ శ్రవణ్ అన్నారు. సెక్రటరీ ముట్టడికి వెళ్తున్న తమను, విద్యార్థి సంఘాల నాయకులను సోమవారం అరెస్టు చేయగా ఈ సందర్భంగా మాట్లాడుతూ కాంగ్రెస్ ప్రభుత్వం రేవంత్ రెడ్డి విద్యార్థి లోకానికి ఇచ్చిన హామీలను నెరవేర్చాలని, ప్రశ్నిస్తుంటే విద్యార్థులను ఎక్కడికక్కడ కట్టడి చేస్తూ ఉద్యమాన్ని అణిచి వేయాలని చూస్తున్నాడని తెలిపారు. కొట్లాడి తెచ్చుకున్న రాష్ట్రంలో నిరంతరం విద్యార్థుల పక్షాన నిరుద్యోగుల పక్షాన నిరంతరం పోట్లాడుతారని ఎన్ని అడ్డంకులు ఎదురైనా విద్యార్థుల ఉద్యమాన్ని ముందు నడిపిస్తామని తెలిపారు. ఈ కార్యక్రమంలో నాగేంద్రబాబు, నవీన్, తదితరులు ఉన్నారు.

# పాఠశాలకు బీరువా బహుకరణ అభినందనీయం

## – మండల విద్యాధికారి రవి



పెన్‌పహాడ్, మేజర్‌న్యూస్ : పాఠశాలకు బీరువా బహుకరణ అభినందనీయమని మండల విద్యాధికారి రవి అన్నారు. మండలం కేంద్రంలోని జెడ్పీ ఉన్నత పాఠశాలకు 2005-06 విద్యా సంవత్సరం పదవ తరగతి విద్యను అభ్యసించిన పూర్వ విద్యార్థులు బీరువాను బహూకరించారు. ఈ సందర్భంగా ప్రధానోపాధ్యాయులు, ఎంఈఓ నకిరేకంటి రవి మాట్లాడుతూ పాఠశాలకు పూర్వ విద్యార్థులు బీరువా బహుకరణ ఎంతో అభినందనీయమని, చదివిన పాఠశాలను గుర్తుంచుకొని పాఠశాలకు చేదోడు వాదోడుగా సహాయం అందించడానికి ముందుకు వచ్చినటువంటి పూర్వ పాఠశాల విద్యార్థులను అభినందించారు. ఈ కార్యక్రమంలో మండల విద్యాధికారి ప్రధానోపాధ్యాయులు నకిరేకంటి రవి, సీనియర్ ఉపాధ్యాయులు కృష్ణ ప్రసాద్, పూర్వ విద్యార్థులు వెంకన్న, సైదులు, జావిద్ నాగరాజు, తదితరులు పాల్గొన్నారు.

# గ్రామంలో పీర్ల పండుగ సందడి



చింతపల్లి, మేజర్‌న్యూస్ : చింతపల్లి మండల వ్యాప్తంగా పీర్ల పండుగను వివిధ గ్రామాల ప్రజలు నిర్వహిస్తున్నారు. గోడకండ్ల గ్రామంలో పీర్లని ఎత్తుకొని వాడవా డలా, గల్లి గల్లిలో తిరుగుతున్నారు. ప్రజలు పీర్లకు జట్టి కట్టి, బెల్లము, కొబ్బెర నైవేద్యం సమర్పిస్తున్నారు. ఈ కార్యక్రమంలో జాంగిర్, సుకుర్, బాబర్, సత్తయ్య తదితరులు ఉన్నారు.

# దోమల నివారణకు చర్యలు కట్టుదిట్టం



పెన్‌పహాడ్, మేజర్‌న్యూస్ : వానాకాలం కావడంతో పంచాయతీలలో పంచాయితీ కార్యదర్శులు దోమల నివారణకు కట్టుదిట్టమైన చర్యలు చేపట్టారు. కాళీ స్థలాల్లో నిలిచిన నీటిలో దోమల లారీయలపై బ్లీచింగ్ పౌడర్, హైడ్రో క్లోరైడ్, పిచికారి చల్లుతున్నారు. గ్రామాల్లో, తండాలలో ఖాళీ స్థలాలు మురుగు కాలువలు దోమలు వృద్ధి చెందకుండా ఎప్పటికప్పుడు చర్యలు తీసుకుంటున్నారు. మండలంలో 29 పంచాయతీలలో వర్షాలు కురుస్తుండడంతో పల్లెల్లోనీ ఇండ్ల మధ్య ఉన్న కాలి స్థలాలలో వాన నీరు నిలువ ఉంటుందడంతో సీసీ రోడ్ల నిర్మాణంతో డ్రైనేజీ కాలువలు కొన్ని గ్రామాలలో లేకపోవడంతో నీళ్లు ఈనికి పోయే పరిస్థితి లేకపోయింది. దీంతో నీటి నిలువలు దోమలకు నిలయంగా మారుతున్నాయి. దీంతో ప్రజలు దోమల మోతతో ఇబ్బందులు పడుతుంటారు. దీనికి తోడు వాటి వల్ల విష జ్వరాలు ముఖ్యంగా మలేరియా, టైఫాయిడ్, గున్యాజరం, డెంగ్యు వంటి వ్యాధులు వచ్చే అవకాశం ఉంది. వీటి నివారణకు వివిధ గ్రామాలలో మండల స్థాయి అధికారులు, పంచాయతీ కార్యదర్శులు ఇప్పటినుంచే చర్యలు ముమ్మరం చేశారు. వార్డుల్లో ఎక్కడ ఖాళీ స్థలాల్లో నీరు నిలువ ఉన్న వాటిల్లో దోమల నివారణ మందు పిచికారి చేస్తున్నారు. గ్రామాల్లో దోమలు పెరగకుండా ఎప్పటికప్పుడు చర్యలు చేపడుతున్నామని గ్రామపంచాయతీ కార్యదర్శులు పేర్కొంటున్నారు. పరిసరాల పరిశుభ్రత పాత టైర్లు, పాత గాభూలు, పాత ప్లాస్టిక్ వస్తువులలో వంటి వాటిని ఇండ్లలో ఉంచుకోవద్దని వాటిల్లో నీరు నిలువ ఉండటం వలన తోక పురుగులు ఏర్పడి ఆ దోమలు కుట్టడం వలన పలు రకాల వ్యాధులు సంభవించే అవకాశం ఉందని ప్రజలకు అవగాహన కల్పిస్తున్నారు. వీటిల్లో వానాకాలంలో నీరు నిలిచి దోమలు వృద్ధి చెందుతాయని వివరిస్తున్నారు. గ్రామాల్లో దోమల నివారణకు ఎప్పటికప్పుడు చర్యలు పంచాయితీ కార్యదర్శులు గ్రామాలలో తీసుకుంటున్నారు.

### బోరు మోటార్‌ను సమస్యను పరిష్కరించిన

# ఎమ్మెల్యే రాజగోపాల్ రెడ్డికి ప్రత్యేక ధన్యవాదాలు

### ఓబీసీ జిల్లా కాంగ్రెస్ కార్యదర్శి బూడిద లింగయ్య యాదవ్



మునుగోడు, మేజర్‌న్యూస్ : మండలంలోని ఇప్పర్తి గ్రామపంచాయతీ పరిధిలో 5 వార్డులో ఉన్న బోర్ మోటార్ పని చేయకపోవడంతో గ్రామ ప్రజలకు తీవ్ర మంచి నీటి కొరత ఏర్పడింది.ఇట్టి విషయాన్ని స్థానిక కాంగ్రెస్ పార్టీ ఓబీసీ జిల్లా కాంగ్రెస్ కార్యదర్శి బూడిద లింగయ్య యాదవ్ ఆదివారం మునుగోడు ఎంఎల్ఏ కోమటి రెడ్డి రాజగోపాల్ రెడ్డికి తీసుకువెళ్ళినారు.వెంటనే స్పందించిన ఎమ్మెల్యే గ్రామస్తులు నీటి సమస్యతో గ్రామ ప్రజలు ఇబ్బంది పడకూడదని విషయాన్ని దృష్టిలో ఉంచుకొని 24 గంటల్లో నూతన మోటార్ ను ఇప్పించగా అట్టి మోటార్ ను సోమవారం ఫిట్టింగ్ చేసినారు. ఈ సందర్భంగా నూతన మోటార్ ఇప్పించి మంచి నీటి సమస్యను పరిష్కరించిన మునుగోడు ఎంఎల్ఏ కోమటిరెడ్డి రాజగోపాల్ రెడ్డికి గ్రామస్తులు కృతజ్ఞతలు తెలియజేసినారు. ఈ కార్యక్రమంలో ఇప్పర్తి కాంగ్రెస్ గ్రామ శాఖ అధ్యక్షుడు బొజ్జ మల్లయ్య, పంచాయతీ సెక్రెటరీ బొజ్జ వెంకటేశ్వర్లు, ఆవుల సంపత్ కుమార్, గ్రామ పంచాయతీ సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.

# ఘనంగా 2021-2022 పూర్వ విద్యార్థుల ఆత్మీయ సమ్మేళనం



మునుగోడు, మేజర్‌న్యూస్ : మండలంలోని చల్మెడ గ్రామానికి చెందిన విద్యార్థిని విద్యార్థులు, సంస్థాన్‌నారాయణపూర్ మండలం పరిధి పుట్టపాక గ్రామానికి చెందిన విద్యార్థిని విద్యార్థులు పుట్టపాక జిల్లా పరిషత్ హైస్కూల్‌లో 2021-22 సంవత్సరంలో 10వ తరగతి పూర్తి చేసినారు. సోమవారం సుమారు 90 మంది విద్యార్థిని విద్యార్థులు పుట్టపాక గ్రామంలోని ఓ ఫంక్షన్ హాల్లో పూర్వ విద్యార్థులు అందరూ కలిసి మెలసి ఆత్మీయ సమ్మేళనంను ఘనంగా నిర్వహించుకున్నారు. ఈ సందర్భంగా కలుసుకున్న మిత్రులు అందరూ స్కూల్లో చదివే రోజులను గుర్తు చేసుకుంటూ, గత మధుర స్మృతులను నెమరు వేసుకుంటూ ఉల్లాసంగా గడిపారు. ఒకరికొకరు యోగ క్షేమాలు అడిగి తెలుసుకున్నారు. గతంలో ఉన్న స్నేహాన్ని ఇప్పుడు ఉన్న పద్ధతిని భవిష్యత్తులో ఎలా ఉండాలని అనేక విషయాలపై చర్చించికున్నారు. అనంతరం స్కూల్‌లో విద్య బుద్దులను నేర్పించిన గురువులను ఘనంగా సత్కరించారు. అనంతరం అందరూ కలిసి మెలిసి సహపంక్తి భోజనాలు చేశారు. ఈ కార్యక్రమంలో హైదరాబాద్ సీఐ జగన్ రెడ్డి,నారాయణపురం ఎస్ఐ జగదీష్, ఉపాధ్యాయులు మనోహర్, శ్రీనివాస్,వెంకటేశ్వర్లు, దానయ్య, యాదయ్యలు పూర్వ విద్యార్థిని విద్యార్థులు పగిళ్ల సతీష్,ప్రసాద్, కర్నాటి రవి, ప్రభాకర్, అనిత, మమత, హేమలత, ప్రమీల, పావని తది తరులు పాల్గొన్నారు.

# భారతీయ జనతా పార్టీ జిల్లా అధికార ప్రతినిధిగా మాదగోని నరేందర్ గౌడ్



మునుగోడు, మేజర్‌న్యూస్ : భారతీయ జనతా పార్టీ నల్లగొండ జిల్లా అధికార ప్రతినిధిగా మునుగోడు మండల కేంద్రానికి మాధగోని నరేందర్ గౌడ్ నియమితులయ్యారు. సోమవారం నల్గొండ జిల్లా కేంద్రంలో జరిగిన కార్యవర్గ సమావేశంలో భారతీయ జనతా పార్టీ జిల్లా అధ్యక్షుడు నాగం వర్షిత్ రెడ్డి నియామక పత్రం అందజేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ బీజేపీ పార్టీ బలోపేతానికి నా శక్తి వంచన లేకుండా కృషి చేస్తామని తెలిపారు. పార్టీ ఇచ్చిన ఆదేశాలను పాటిస్తూ తప్పకుండా అమలు చేస్తానని చెప్పారు. తెలంగాణ రాష్ట్రంలో కాంగ్రెస్ ప్రభుత్వం ప్రవేశ పెట్టిన సంక్షేమ పథకాలను అమలు చేయనీ యెడల ఎండ కడుతానని తెలిపారు.నా ఎన్నికకు సహకరించిన జిల్లా అధ్యక్షుడు నాగం వర్షిత్ రెడ్డి, ఉపాధ్యక్షులు దర్శనం వేణు కుమార్, జిల్లా కార్యదర్శి బొడిగె అశోక్ గౌడ్, నియెజకవర్గ కన్వీనర్ దూడల బిక్షం గౌడ్ బిజెపి మండల పార్టీ అధ్యక్షులు పెంబళ్ల జానయ్యలకు ప్రత్యేక ధన్యవాదాలు తెలిపారు.ఈ కార్యక్రమంలో బిజెపి సీనియర్ నాయకులు బండారు యాదయ్య, (బొబ్బిలి) మండల పార్టీ ప్రధాన కార్యదర్శి అక్కెనపల్లి సతీష్, దళిత మోర్చా మండల అధ్యక్షులు పందుల యాదయ్య తదితరులు పాల్గొన్నారు.

# న్యాయ వాద పరిషత్ సమావేశం విజయవంతం



నల్గొండ టౌన్, మేజర్‌న్యూస్ : న్యాయవాది పరిషద్ నేషనల్ కౌన్సిల్ మెంబర్ మేరెడ్డి నర్సింహారెడ్డి, అడ్వకేట్ ఆధ్వర్యంలో న్యాయవాది పరిషద్ నల్గొండ జిల్లా కార్యాలయములో ముఖ్య బాద్యుల సమావేశం జరిగినది. ఈ సమావేశములో మల్లె వెంకట్ రమేష్, అడ్వకేట్, నల్లగొండని నల్లగొండ పట్టణ అధ్యక్షునిగా ఎన్నుకోవటం జరిగినది. కొత్త క్రిమినల్ చట్టాలపై అవగాహన కల్పించుటకు త్వరలో వర్కుషాప్ నల్గొండ జిల్లా కేంద్రములో నిర్వహించుటకు నిర్ణయించనైనది. ఈ సమావేశములో జిల్లా అధ్యక్షులు గూడూరు శ్రీనివాస్, ప్రధాన కార్యదర్శి చొక్కళ్ళ నాగరాజు, కురిమిళ్ల రామ్ ప్రసాద్, అంజిరెడ్డి, హరి రామ్, జి.రాము, మంజునాథ్, మల్లేష్ యాదవ్, కందిబండ శ్రీనివాస్ తదితరులు పాల్గొన్నారు. కొత్తగా బాధ్యతలు స్వీకరించిన మల్లె వెంకట్ రమేష్‌ని సన్మానించి అభినందనలు తెలుపటం జరిగినది. ఈ సందర్బంగా న్యాయవాది పరిషద్ అభివృద్ధికి కృషి చేస్తానని వారు అన్నారు.

# బదిలీపై వెళ్లిన ఉపాధ్యాయులకు సన్మానం



నూతనకల్, మేజర్‌న్యూస్ : మండల పరిధిలోని చిల్పకుంట్ల ప్రాథమిక పాఠశాలలో పనిచేసిన ఉపాధ్యాయులు బదిలీపై వెళ్లగా వారిని పాఠశాల విద్యార్థులు సోమ వారం ఘనంగా శాలువలతో సన్మానించి మెమొంటోలను అందజేశారు. ఈ సంద ర్భంగా ప్రధానోపాధ్యాయులు సోమయ్య మాట్లాడుతూ ప్రతి ఉద్యోగికి బదిలీ సహజ మని అన్నారు. వృత్తి నిబద్ధతితో పని చేస్తే గుర్తింపు లభిస్తుందని అన్నారు. సమాజ నిర్మాణం జరిగేది పాఠశాలలోనే అని, విద్యార్థులకు విద్యతో పాటు నైతిక విలువలు కూడా ప్రతి ఉపాధ్యాయుడు నేర్పాలని సూచించారు. ఈ కార్యక్రమంలో ఉపాధ్యా యులు ఎండి అజీమోద్దీన్, జలగం క్రాంతి ప్రభ, పద్మావతి, ఎం నాగన్న, బి.శ్రా వణ్ కుమార్, పాఠశాల సిబ్బంది, అంగన్వాడి సిబ్బంది అన్న పూర్ణ, సోమలక్ష్మి, విద్యార్థిని విద్యార్థులు తదితరులు పాల్గొన్నారు.

**చౌటుప్పల్ :** గత 13 సంవత్సరాలుగా ఉపాధ్యాయ వృత్తిలో విద్యార్దులకు చదువులు నేర్పించిన ఇద్దరు ఉపాధ్యాయులు కంచర్ల హర్షవర్ధన్‌రెడ్డి, రేగట్టే రాజి రెడ్డిలు బదిలీపై పోతున్న సందర్బంగా ఏర్పాటు చేసిన కార్యక్రమములో మున్సిపాల్ చైర్మన్ వెన్‌రెడ్డి రాజు పాల్గోన్ని ఇద్దరు ఉపాధ్యాయులను ఘనంగా సన్మానించారు. అనంతరం మాటలాడుతు విద్యార్దులను చదువుతో పాటు అన్ని రంగాలలో తీర్చి దిద్ది, గత 13 సంవత్సరాలే సేవ అందించిన మంచి పాధ్యాయులకు తమ చౌటుప్పల్ ప్రజలు ఎంతగానో రుణపడి ఉంటారని తెల్పారు. విద్యాబుద్దులు నేర్పుతున్న ఉపాధ్యాయులను సన్మానించుకోవడం గొప్ప అవకాశం అని కొనియాడినారు. ఈ కార్యక్రమములో కౌన్సిలర్ బత్తుల రాజ్యలక్ష్మి, కాంగ్రేస్ పార్టీ పట్టణ ఆద్యక్షులు సూర్వి నరసింహ్మా గౌడ్, ఎఎంసి చైర్మన్ దొనకొండ మంజుల, జంపాల కృష్ణ, సుక్క కృష్ణ, దొనకొండ కృష్ణ, నల్ల గణేష్, కొసనం రాకేష్ రెడ్డి, ఊదరి నరసింహ, బత్తుల అంజయ్య, బొంగు రాజు, వెంకటేష్, నందగిరి నరేష్ తదితరులు పాల్గోన్నారు.



### సాహితీ మేఖల ఆధ్వర్యంలో

# దాశరథి శతజయంతి ఉత్సవాలు



చండూర్ మేజర్ న్యూస్ : తెలంగాణ పీడిత ప్రజల పక్షాన నిలిచి, వారి సమస్యలను తన రచనల ద్వారా గొంతెత్తి చాటిన మహాకవి దాశ రథిని, జులై 22న దాశరథి జయంతి సంద ర్భంగా సాహితి మేఖల పక్షాన శతజయంతి ఉత్సవాలు ఘనంగా నిర్వహిస్తామని ఆ సంస్థ ప్రధాన కార్యదర్శి పున్న అంజయ్య, ప్రధాన వ్యవహర్త మంచుకొండ చిన బిక్షమయ్య సంయుక్తంగా ప్రకటించారు. సోమవారం సాహితీ మేఖల వ్యవస్థాపకులు అంబడిపూడి వెంకటరత్నం జయంతి సందర్బంగా చండూరు ఆయన విగ్రహానికి దాశరథి చిత్రపటానికి పూలమాలలు వేసి మాట్లాడారు. దాశరథికి సాహితీ మేఖలకు ఉన్న అనుబంధాన్ని ఈ సందర్భంగా గుర్తుచేసుకున్నారు. 1949లో దాశరథి అగ్నిధార పుస్తకం చండూరులో ఆవిష్కరించ బడిందన్నారు. దాశరథీకి సాహితీ మేఖలకున్న అనుంబంధం మేరకు దాశరతీ శత జయంతి ఉత్సవాలు నిర్వహిస్తున్నట్లు పేర్కొన్నారు. ప్రతి ఏటా ఉపాధ్యాయ దినోత్సవం నాడు ఉపాధ్యాయులను గౌరవించడం సంస్థ ఆనవాయితీగా నిర్వహిస్తుం దన్నారు. అనంతరం అరటిపండ్లు పంచారు. ఈ కార్యక్రమంలో చండూరు సాహితీ మేఖల ప్రధాన వ్యవహర్త మంచుకొండ చిన్న భిక్షమయ్య కవి, రచయిత మద్దోజు సుధీర్ బాబు, తడకమళ్ల శ్రీధర్, వెంకన్న, కటకం చిన్న, తాడిశెట్టి గంగాధర్, రావిరాల లక్ష్మీనారాయణ, తదితరులు పాల్గొన్నారు.

# నేను నా మిర్యాలగూడ స్వచ్చ కార్యక్రమంలో పాల్గొన్న కౌన్సిలర్



మిర్యాలగూడ టౌన్ మేజర్ న్యూస్ః మిర్యాలగూడ పట్టణంలో సోమవారం నాడు ఎమ్మెల్యే బిఎల్ఆర్‌చేపట్టిన నేను నా మిర్యాలగూడ స్వేచ్చ కార్యక్రమం 4వ రోజుకు చేరింది. అందులో భాగంగా గాంధీనగర్ 35 వార్డులో చేపట్టిన కార్యక్రమంలో పాల్గొన్న కౌన్సిలర్ కొమ్ము శ్రీను మాట్లాడుతూ 35 వార్డు గాంధీనగర్‌లో డ్రైనేజీ పనులు, పిచ్చి చెట్టు చెత్త చెదారం రోడ్లు మొత్తం క్లీన్‌చేసిన గాంధీనగర్‌ని మిర్యాల గూడ మున్సిపాలిటిలో ఆదర్శవంతంగా తీర్చిదిద్దుతామని తెలిపారు. ఈ కార్యక్రమం లో కాంగ్రెస్‌పార్టీ యువజన అధ్యక్షులు చిన్న పంగు శ్రావణ్ కుమార్, కొమ్ము నాగేం దర్, ఎమ్మార్పీఎస్ రాష్ట్ర ప్రధాన కార్యదర్శి దైద రవి, కందిగంటి సుజన్, మున్సి పాలిటీ జవాన్లు మున్సిపాలిటీ కార్మికులు, మున్సిపాలిటీ ఆటోడ్రైవర్లు పాల్గొన్నారు.

# ప్రైవేట్ పాఠశాలలకు ధీటుగా అంగన్వాడీలు

శాలిగౌరారం మేజర్ న్యూస్ః ప్రైవేట్ పాఠశాలలకు ధీటుగా అంగన్వాడీ కేంద్రాలు నడుస్తున్నాయని హెచ్.ఎం. జ్యోతి అన్నారు. సోమవారం మండలంలోని చిత్తలూరు అంగన్వాడీ కేంద్రంలో అమ్మ మాట అంగన్‌వాడి బాట కార్యక్రమంలో భాగంగా ర్యాలీ నిర్వహించారు. ఇంటింటికి వెళ్లి అంగన్వాడీ కేంద్రంలో చిన్నారులకు అందుబాటులో ఉన్న సౌకర్యాలు అందిస్తున్న చదువుల గురించి వివరించారు. ఈ కార్యక్రమంలో టీచర్ డి లలిత, అంగన్వాడీ టీచర్లు టి. శోభారాణి, లలిత, కే. వసంత, ఎస్ అనిత, తల్లులు పాల్గొన్నారు.



# రైతు రుణమాఫీకి తెల్లరేషన్ కార్డు తప్పనిసరి చేయడం సరికాదు



నేరేడుచర్ల మేజర్ న్యూస్ః తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వం చేపట్టనున్న రెండు లక్షల రూపాయల రుణమాఫీకి అర్హతగా తెల్లరేషన్ కార్డు ఉండాలన్న నిబంధన సరైనది కాదని తెలంగాణ రైతు సంఘం మాజీ జిల్లా ఉపాధ్యక్షుడు మాజీ సర్పంచ్ సుంకర క్రాంతి కుమార్ అన్నారు. సోమవారం పత్రిక ప్రకటనలో తెలియజేస్తూ ప్రభుత్వ ఏర్పాటుకు ముందు ఎన్నికల్లో ఇచ్చిన హామీలో రైతులందరికి ఒక్కో కుటుంబానికి రెండు లక్షల రుణమాఫీ చేస్తానని హామీ ఇచ్చి ప్రస్తుతం ప్రభుత్వం తెల్ల రేషన్ కార్డు నిబంధన పెట్టడం సరికాదన్నారు. అర్హత ఉన్నా కొందరికి రేషన్ కార్డు రాలేదని, కొందరు ప్రభుత్వ ధనాన్ని వృధా చేయడం ఇష్టం లేక తీసుకోలేదని అంతమాత్రాన వారు రైతులు కాకుండా పోతారా? లేక కోటీశ్వరులవుతారా అని ప్రశ్నించారు. ఇప్పటికే 2023 ఖరీఫ్, రబీ పండగ అప్పుల పాలు అయిన రైతన్నకు ఈ రకమైన ఆంక్షలు తీవ్ర ఆవేదన గుర్తిచేస్తాయని, ఎన్నికల ముందు ఇచ్చిన హామీ మేరకు రైతులందరికి రెండు లక్షల రూపాయల రుణమాఫీ చేయాలని, రేషన్ కార్డు తప్పనిసరి నిబంధనను తొలగించాలని విజ్ఞప్తి చేశారు.

# జన్మదిన వేడుకలో పాల్గొన్న మాలహనాడా నాయకులు



దేవరకొండ మేజర్ న్యూస్ః దేవరకొండ మండలం తాటికోలు గ్రామానికి చెందిన కోరెక్క చిన్నయ్య అనుసూయ మనుమడి మొదటి పుట్టినరోజు వేడుకలు దేవరకొండ పట్టణంలో ఘనంగా నిర్వహించారు. ఈ కార్యక్రమంలో మాలమహానాడు దేవరకొండ డివిజన్ నాయకులు పాల్గొని నేతాజీ స్నేహల కుమారుడు నెహన్‌ను ఆశీర్వదించారు. ఈ కార్యక్రమంలో మాలమహానాడు దేవరకొండ డివిజన్ అధ్యక్షులు యేకుల సురేష్, సెక్రటరీ మేడ సైదులు, ఉపాధ్యక్షులు సలి చిమల పర్వతాలు, నూనె సురేష్, చేపూరి పవన్ కుమార్, అనిమల్ల సురేష్, నంది చిత్తరంజన్, కుంద ఆంజనేయులు, తదితరులు పాల్గొన్నారు.

# నిరుద్యోగ సమస్యలు పరిష్కరించాలని ఛలో ఢిల్లీకి బయలుదేరిన టీఆర్ఎస్ నాయకులు అరెస్ట్

దామరచర్ల మేజర్ న్యూస్ః నిరుద్యోగుల సమస్యల కొరకు ఛలో ఢిల్లీ కార్యక్రమానికి రాత్రి 11 గంటలకు ముందస్తు హౌస్ అరెస్ట్ చేస్తున్న వాడపల్లి పోలీసులు దామరచర్ల మండల యువజన నాయకులు వినోద్ నాయక్ మాట్లాడుతూ నిరుద్యోగులను మోసం చేస్తున్న రేవంత్ రెడ్డి ప్రభుత్వానికి రాబోయే కాలంలో ప్రజలు బుద్ధి చెప్పడానికి సిద్దంగా ఉన్నారు. మీ అక్రమ అరెస్టలను ఆపలేరు అన్నారు.



సూర్య



# "అమ్మమాట అంగన్‌వాఢీ బాట"




భువనగిరి, మేజర్‌న్యూస్ : తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వం ఆదేశాల మేరకు భువనగిరి మండల పరిదిలోని చందుపట్ల గ్రామములో సోమవారం అంగన్‌వాఢీ టీచర్ భాగ్య ఆద్వర్యంలో గ్రామములో ర్యాలి తీసారు. ఈ సందర్భంగా అంగన్‌వాఢీ టీచర్ భాగ్య మాటలాడుతు ఈనెల 15వ తేది నుండి 20వ తేది వరకు రాష్ట్ర ప్రభుత్వం "అమ్మ మాట–అంగన్‌వాఢీ బాట"కార్యక్రమమును నిర్వహిస్తుందని,అందుకు అంగన్‌వాఢీ కేంద్రంలో పిల్లల సంక్య పెరగాలని ఈ ర్యాలీని తీయడం జరిగినదని తెల్పారు. పిల్లలు 30వ నెల నుండి తల్లిదండ్రులు అంగన్ వాఢీ కేంద్రంనకు పంపాలని,అదేవిధంగా ఎల్.కే.జీ,యూ.కే.జీ కూడ అంగన్ వాఢీ కేంద్రాలలో ఉంటాయని తెల్పారు. ఈ ర్యాలీలో జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాల టీచర్లు సాంబశివ, యాదగిరి, దశరధ, శ్రీను, గ్రామ పంచాయితి కార్యదర్శి శ్రీనివాస్‌రెడ్డి,నర్సిరెడ్డి,అంగన్ వాఢీ టీచర్లు భాగ్య, లక్ష్మి, తల్లులు, చిన్నారులు తదితరులు పాల్గోన్నారు.

**నాగారం :** మండలంలోని వర్ధమానుకోట, లక్ష్మాపురం, పస్తాల, అంగన్వాడీ



కేంద్రాల్లో చిన్నారుల నమోదు సంఖ్యను పెంచేందుకు రాష్ట్ర ప్రభుత్వం ప్రతిష్టాత్మకంగా తీసుకున్న అమ్మమాట – అంగన్వాడీ బాటస్పెషల్ డ్రైవ్ కార్యక్రమంలో భాగంగా సోమవారం గ్రామంలో అంగన్వాడీ ఆధ్వర్యంలో ర్యాలీ నిర్వహించారు. ఈ మేరకు పూర్వ ప్రాథమిక విద్యను బలోపేతం చేయడానికి రెండున్నర నుంచి 5 ఏళ్ల వయసులోపు పిల్లలను అంగన్వాడీ కేంద్రాల్లో చేర్పించాలని తల్లిదండ్రులకు అవగాహన కల్పించారు. చిన్నారులను అంగన్వాడీ కేంద్రాల్లో చేర్పించి వారి ఆరోగ్యం, విద్యపై దృష్టి సారించాలన్నారు. ఈ కార్యక్రమంలో దాసరి లక్ష్మి, గుండ రూప, బింగి మంజుల, కవిత, ఆయా సుశీల నాగమ్మ, హేమలత, లింగమ్మ, తల్లిదండ్రులు గుండెల నాగరాజు, మౌనిక, విద్యార్థులు పాల్గొన్నారు.

**హాలియా :** నల్గొండ జిల్లా నాగార్జునసాగర్ నియోజకవర్గ కుపాస్పల్లి గ్రామంలో



అమ్మ మాట–అంగన్వాడి బాట వారం రోజులపాటు నిర్వహించే వారోత్సవాలను పురస్కరించుకొని అనుముల మండల పరిధిలోని కుపాస్ పల్లి గ్రామంలో వీధి. వీధి తిరుగుతూ గ్రామ ప్రజలకు అవగాహన కల్పించారు. ఈ సందర్భంగా అంగన్వాడి టీచర్ పి.సునీత మాట్లాడుతూ గ్రామంలో రెండున్నర సంవత్సరాలు నిండినటువంటి బాలిక, బాలురు అంగన్వాడి కేంద్రంలో ఈ విద్యా సంవత్సరం నుండి ప్రీ ప్రైమరీ అడ్మిషన్ పొందేందుకు రాష్ట్ర ప్రభుత్వం శ్రీకారం చుట్టిందని విద్యార్థుల యొక్క తల్లిదండ్రులు ఆలోచించి అంగన్వాడి కేంద్రాలకు తమ పిల్లల్ని పంపించాలని కోరారు. ప్రభుత్వం ఇస్తున్నటువంటి ప్రీ ప్రైమరీ స్కూల్‌కు సంబంధించిన కిడ్స్ ఆట వస్తువులు, న్యూట్రిషన్ ఫుడ్ అందుబాటులో ఉన్నాయని, విద్యార్థులుసద్వినియోగపరచుకోవాలని కోరారు. ఈ కార్యక్రమంలో ఆయా ఎం.రాములమ్మ, గర్భిణీలు, బాలింతలు, యువకులు, విద్యార్థులు పాల్గొన్నారు.

**నాగార్జునసాగర్ :** నందికొండ మున్సిపాలిటీ నాగార్జునసాగర్ హిల్‌కాలనీ నాలుగవ అంగన్వాడీ కేంద్రంలో సోమవారం నుండి అమ్మమాట అంగన్వాడీ బాల కార్యక్రమం ప్రారంభించినట్లు అంగన్వాడీ టీచర్ శారదాదేవి తెలిపారు. ఈ నెల 15వ తేది నుండి 20వ తేది వరకు అంగన్వాడీ కేంద్రాలను బలోపేతం చేసే విధంగా అమ్మ మాట అంగన్వాడీ బాల అనే కార్యక్రమానికి రాష్ట్ర ప్రభుత్వం శ్రీకారం చుట్టింది. అంగన్వాడీ కేంద్రాలలో చదువు, అరోగ్యంతో పాటు మానసికమైన ఉల్లాసానికి ఆటలతో పాటు



నూతన బోధనా విధానాలతో రెండు సంవత్సరాల పిల్లల నుండి ఐదు సంవత్సరాల పిల్లలు ఆకర్షించేలా అంగన్వాడీ కేంద్రాలు రూపుదిద్దుకోనున్నాయి. దీనిలో భాగంగా అంగన్వాడీ కేంద్రాలలో పిల్లలకు అందించే సేవలు గుఇరంచి పిల్లల తల్లిదండ్రులకు తెలియజేసి అంగన్వాడీ కేంద్రాలలో పిల్లల సంఖ్యను పెంచే విధంగా ఇంటింటికి వెళ్లి నూతనంగా అంగన్వాడీ కేంద్రాలకు అర్హులైన పిల్లలను గుర్తిస్తారు. ఐదు సంవత్సరాలు పూర్తి చేసుకున్న పిల్లలకు ఫ్రీ స్కూల్ సర్టిఫికేట్లు అందజేస్తారు. ఈ నెల 25వ తేదిన అంగన్వాడీ కేంద్రంలో సామూహిక అక్షరాభ్యాస కార్యక్రమాన్ని నిర్వహించనున్నారు. ఈ కార్యక్రమంలో భాగంగా సోమవారం నాడు అంగన్వాడీ కేంద్రంలోని పిల్లలతో వారి తల్లులతో ర్యాలీ నిర్వహించారు. ఈ కార్యక్రమంలో అంగన్వాడీ ఆయా సుజాత తదితరులు పాల్గొన్నారు.

**చింతపల్లి :** సోమవారం చింతపల్లి ప్రాజెక్టు పరిధిలో భాగంగా చింతపల్లి గ్రామంతో



పాటు గడియ గౌరారం గ్రామంలో అమ్మ మాట.. అంగన్వాడి బాట కార్యక్రమంలో భాగంగా అంగన్వాడి బడిబాట ర్యాలీ నిర్వహించారు. ఈ కార్యక్రమంలో సిడిపిఓ లావణ్య కుమారి, సూపర్వైజర్ సుగుణ, ప్రైమరీ స్కూల్ టీచర్స్, అంగన్వాడి టీచర్స్, అంగన్వాడి ఆయాలు, పిల్లలు, తల్లులు పాల్గొన్నారు.

### కిష్టాపురంలో

## క్రీడా ప్రాంగణం ఏర్పాటు చేయాలని తహసిల్దార్‌కు వినతి





మునుగోడు, మేజర్‌న్యూస్ : మండలంలోని కిష్టాపురం గ్రామంలో క్రీడా ప్రాంగణాన్ని ఏర్పాటు చేయాలని గ్రామానికి చెందిన యువకులు సోమవారం మండల తహసిల్దార్ ఏం.నరేందర్‌కు వినతి పత్రం అందజేశారు. తెలంగాణ ప్రభుత్వం గ్రామ గ్రామాన క్రీడా ప్రాంగణాలు ఏర్పాటు చేసింది. కానీ మాగ్రామంలో మాత్రం స్థానిక జిల్లా పరిషత్ హై స్కూల్లో ఏర్పాటు చేయడంతో గ్రామానికి చెందిన యువకులు అందరూ ఏదైనా ఆటలు ఆడుకోవడానికి జిల్లా పరిషత్ హైస్కూల్లోకి వెళ్లితో అక్కడ ఉపాధ్యాయులు విద్యార్థులు చదువులకు ఆటంకం కలుగుతుందని చెప్పడంతో విద్యార్థుల భవిష్యత్తు కోసం మేము వెనుతిరిగి వెళ్ళిపోతున్నామని ఆవేదన వ్యక్తం చేశారు. కావున గ్రామంలోని సర్వేనెంబర్ 235 లో చేరువు శిఖంలో గత 40 సంవత్సరాల నుండి మేము క్రికెట్, ఇతర ఆటలు ఆడుకొనుచున్నామని తెలిపారు. అట్టి స్థలాన్ని ఏ ఆటంకం లేకుండా క్రీడా ప్రాంగణంనకు కేటాయించాలని కోరారు. వినతి పత్రం అందజేసిన వారిలో ప్రజాసేవకులు బోయ లింగస్వామి, చేపూరి మహేష్,బోయ పెద్ద సురేష్, బోయ ప్రజ్జున్న,బోయ నరేష్,పాలుట్ల శ్యామ్ కుమార్, చెన్నగోని వంశీ,నీరుడు శేఖర్,బోయ సురేష్,బోయ లక్ష్మణ్,అరూరి క్రిష్ణ, బోయ క్రిష్ణ, సురిగి స్వామి,బొంగు మహేష్ తదితరులు పాల్గొన్నారు.

# ఐఎఫ్‌టియు రాష్ట్ర 5వ మహాసభను జయప్రదం చేయండి



నూతనకల్, మేజర్‌న్యూస్ : ఈనెల 21న ఇల్లందులో జరుగు తెలంగాణ ప్రగతిశీల ఆటో, మోటార్ వర్కర్స్ ఫెడరేషన్ (ఐఎఫ్‌టియు) రాష్ట్ర ఐదవ మహాసభను జయప్రదం చేయాలని కోరుతూ సోమవారం మండల కేంద్రంలో ఆ సభకు సంబంధించిన పోస్టర్లు ఆవిష్కరించారు. ఈ సందర్భంగా ఐఎఫ్టియు జిల్లా కార్యదర్శి గంట నాగయ్య, సహాయ కార్యదర్శి దేసోజు మధులు పాల్గొని మాట్లాడుతూ తెలంగాణ రాష్ట్ర రవాణా రంగంలో 25 లక్షల మంది కార్మికులు పనిచేస్తున్నారని వీరికి సంక్షేమ బోర్డు లేకపోవడం వలన కార్మికులు తీవ్ర ఇబ్బందులు పడుతున్నారని ఆవేదన వ్యక్తం చేశారు. డ్రైవర్లకు ఉరితాడుగా మారిన హిట్ అండ్ రన్ చట్టాన్ని రద్దు చేయాలని వారు ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు. మోటర్ కార్మికుల పట్ల మోడీ ప్రభుత్వం కఠినంగా వ్యవహరిస్తుందని అందులో భాగంగానే పెనాల్టీలు,అక్రమ వసూళ్లు విచ్చలవిడిగా పెంచారని దీనితో డ్రైవర్ల పరిస్థితి అగోమ్యగోచరంగా మారిందని వారన్నారు. గత పది సంవత్సరాలుగా రాష్ట్రాన్ని పాలించిన బిఆర్ఎస్ ప్రభుత్వం మోటార్ కార్మికులకు సంక్షేమ బోర్డును ఏర్పాటు చేయలేదని నేటి కాంగ్రెస్ ప్రభుత్వమైనా సంక్షేమ బోర్డును ఏర్పాటు చేయాలని డిమాండ్ చేశారు. జులై 21న పోరాటాలకు పురిటి గడ్డయిన భద్రాద్రి కొత్తగూడెం జిల్లా ఇల్లెందు పట్టణంలో మహాసభలు జరగనున్నాయని దీనికి ఆటో, మోటార్ కార్మికులు అధిక సంఖ్యలో పాల్గొని జయప్రదం చేయాలని పిలుపునిచ్చారు. ఈ కార్యక్రమంలో ఆటో, మోటార్ వర్కర్స్ ఫెడరేషన్ నాయకులు బయ్య సంపత్, నాగార్జున, పిట్టల ప్రమోద్, జటంగి సైదులు, కూసు సందీప్ తదితరులు పాల్గొన్నారు.

# పూలసేరా దట్టిని సమర్పించిన తంగళ్లపల్లి రవి కుమార్



భువనగిరి, మేజర్‌న్యూస్ః పీర్ల పండుగ సందర్బంగా పీసీసీ డెలిగెట్ తంగళ్లపల్లి రవి కుమార్ సోమవారం భువనగిరి పట్టణంలోని సమద్ చౌరస్తాలో ఉన్న పాష ఆశుర్ ఖానాలో నిలబెట్టిన ఖాసీం దూలే పీర్‌కు అత్యంత భక్తి శ్రద్వలతో పూజలు నిర్వహించి దట్టిని కట్టిన పీసీసీ డెలిగెట్ తంఘళ్లపల్లి రవి కుమార్. వీరితో పాటు ముస్లీం కౌన్సిలర్ మొహమ్మద్ సలావుద్దీన్, నాయకులు జలీల్, ఆశూర్ ఖానా ముతవల్లి ముస్లీం నాయకులు పాల్గోన్నారు.

# గౌడ సంఘం అధ్యక్షులుగా కర్నాటి శంకర్



శాలిగౌరారం మేజర్ న్యూస్ః శాలిగౌరారం గ్రామ పంచాయితీ నడిమిగుంటి గౌడ సంఘం అధ్యక్షులుగా కర్నాటి శంకర్ ఏకగ్రీవంగా ఎన్నికయ్యాడు. సోమవారం గౌడ కులస్థులు అంతా కాటమయ్య గుడి వద్ద సమావేశమయి కర్నాటి శంకర్‌ను ఏకగ్రీవంగా ఎన్నుకున్నారు. ఈ సందర్భంగా శంకర్ మాట్లాడుతూ గౌడ్ కులస్థుల సమస్యల సాధనకు కృషి చేస్తానని తనను అధ్యక్షునిగా ఎన్నుకున్న వారికి కృతజతలు తెలిపారు.

# ఉచిత వైద్య శిబిరం విజయవంతం







చింతపల్లి, మేజర్‌న్యూస్ : చింతపల్లి ప్రెస్ అసోసియేషన్ ఆధ్వర్యంలో హైదరాబాద్ బియన్ రెడ్డి నీలాద్రి హాస్పిటల్స్, మాల్ పద్మావతి హాస్పిటల్స్ నేతృత్వంలో సోమ వారం నిర్వహించిన ఉచిత మెగా వైద్య శిబిరం విజయవంతంగా ముగిసిందని ప్రెస్ అసోసియేషన్ కమిటీ సభ్యులు తెలిపారు. కాంగ్రెస్ పార్టీ నల్గొండ జిల్లా అధికార ప్రతినిధి, చింతపల్లి మాజీ సర్పంచ్ ముచ్చర్ల యాదగిరి శిబిరాన్ని లాంచ నంగా ప్రారంభించారు. చింతపల్లి మండల పరిసర ప్రాంత గ్రామాల ప్రజలు 450 మంది పాల్గొని పరీక్షలు జరుపుకున్నారు. వారందరికి ఉచితంగా మందులను పంపిణీ చేశారు. ప్రత్యేక డాక్టర్లు పరీక్షలు అనంతరం ఆరోగ్య సలహాలు తెలిపారు. ఇలాంటి మంచి కార్యక్రమాలు ప్రజలుకు నిర్వహించినందుకు చింతపల్లి ప్రెస్ అసోసియేషన్ కమిటీ సభ్యులకు పలువురు ప్రముఖులు అభినందనలు తెలియ జేశారు. మారుమూల గ్రామాలకు వచ్చి హైదరాబాద్ హాస్పిటల్ డాక్టర్లు, వైద్య సిబ్బంది ప్రజలకు ఆరోగ్యం పట్ల తగు సూచనలు సలహాలు, జాగ్రత్తలు తెలియ జేశారు. ఆరోగ్యం పట్ల జాగ్రత్తలు తీసుకోవాలని అక్కడ వచ్చిన టువంటి ప్రజలకు తెలియపరచారు. అంతేకాకుండా ఈ వైద్య శిబిరంలో ఉచితంగా ఈసీజీ, షుగర్, బిపి పరీక్షలు చేసి, ఉచితంగా మందులు ఇవ్వడం జరిగింది. ఈ కార్యక్రమంలో నీలాద్రి హాస్పిటల్ డాక్టర్స్ సిద్ధార్ద్, ఆశ, వైద్య సిబ్బంది చంద్రశేఖర్, వెంకటేష్, ఓంకార్, రాజు, కృష్ణ, ప్రవీణ్, ప్రశాంత్, మణిదీప్, శ్రీకాంత్,సైదులు,ప్రెస్ అసోసి యేషన్ కమిటీ సభ్యులు,పి ఎస్ చైర్మన్ లింగంపల్లి, వెంకటయ్య, ఎస్ఐ బి, యాదయ్య, మాజీ కో ఆప్షన్ జాంగిర్, రియాజ్ పాషా, మాజీ ఎంపిటిసి సదానందం, ఎల్లంకి అశోక్, గోవిందు రవి, దాచేపల్లి మధు, వెన్నం శేఖర్, వివిధ పార్టీల నాయకులు, గ్రామ ప్రజలు తదితరులు పాల్గొన్నారు.

### చింతపల్లి సాయి సన్నిధిలో

# ముగిసిన వారాహి అమ్మవారి నవరాత్రి ఉత్సవాలు

### చివరి రోజు పోటెత్తిన భక్తులు

చింతపల్లి, మేజర్‌న్యూస్ : చింతపల్లి సాయి సన్నిధిలో వారాహి అమ్మవారి నవరాత్రి ఉత్సవాల సందర్భంగా అమ్మవారికి ప్రత్యేక పూజలు నిర్వహించారు. చివరి రోజు భక్తులు పోటెత్తారు. అమ్మవారిని దర్శించుకుని ప్రత్యేక పూజలు నిర్వహించారు. వారాహి అమ్మవారి పూజ అనంతరం వచ్చిన భక్తులకు తీర్థప్రసాదాలు అందజేశారు. ఈ పూజా కార్యక్రమంలో చింతపల్లి సాయి సన్నిధి ట్రస్ట్ సభ్యులు, వివిధ గ్రామాల ప్రజలు, చింతపల్లి ప్రెస్ అసోసియేషన్ సభ్యులు, మాల్ పద్మావతి హాస్పిటల్ సిబ్బంది తదితరులున్నారు.



# బీజేపీలో చేరిన చింత శివ రామకృష్ణ

నల్గొండ టౌన్, మేజర్‌న్యూస్ : బీఎస్పీ నల్గొండ నియోజకవర్గ ఇన్చార్జి సీని యర్ నాయకులు చింత శివరామకృష్ణ తన మాతృ సంస్థ అయిన భారతీయ జనతా పార్టీలో చేరారు. బిజెపి జిల్లా కార్యాలయంలో జరిగిన జిల్లా కార్యవర్గ సమావేశానికి ముఖ్యఅతిథిగా విచ్చేసిన బిజెపి రాష్ట్ర ఉపాధ్యక్షులు మాజీ శాసనసభ్యులు చింతల రామచంద్రారెడ్డి బిజెపి కండువా కప్పి బిజెపిలోకి ఆహ్వానించారు. బిజెపి జిల్లా అధ్యక్షులు నాగం వర్షిత్ రెడ్డి ఆధ్వర్యంలో పార్టీలో చేరారు. ఈ కార్యక్రమంలో



నాయకులు గోలి మసూదర్ రెడ్డి, వీరెల్లి చంద్రశేఖర్, పిల్లి రామరాజు, లాలు నాయక్, పోతపాక సాంబయ్య, పెరికే ముని కుమార్ తదితరులు పాల్గొన్నారు.

# తాపీ, సెంట్రింగ్ కార్మికులు నూతనంగా సంఘాన్ని ఏర్పాటు



యాదగిరిగుట్ట, మేజర్‌న్యూస్ : సోమవారం స్వాతి నక్షత్రం పర్వదినం సందర్భంగా యాదగిరిగుట్ట మండలంలోని తాపీ, సెంట్రింగ్ కార్మికులు నూతనంగా సంఘాన్ని ఏర్పాటు చేసుకున్నారు. ఈ సంఘంలో ఉన్న కార్మికులు ఏకగ్రీవంగా అధ్యక్షులు, ఉపాధ్యక్షులు, కార్యదర్శిని ఎన్నుకొని కమిటీని ఏర్పాటు చేసుకున్నారు. ఎన్నికైన గౌరవ సభ్యులకు శాలువాలు కప్పి పూలమాలలు వేసి సన్మానించుకున్నారు. ఈ సందర్భంగా నూతనంగా ఎన్నికైన అభ్యర్థులు మాట్లాడుతూ మమ్ములను నమ్మి ఈ200మంది కార్మికులు మాపై ఉంచిన బాధ్యతను సక్రమంగా నిర్వర్తించి వారి ఎదుగుదలకు కృషి చేస్తామన్నారు. అంతేకాకుండా ప్రతీ రోజు పనివేలలో వారికి ఎలాంటి ప్రమాదాలు జరిగినా వారికి ఆర్థికంగా అనార్డికంగా మనోధైర్యాన్ని నింపు తామని కుటుంభ సబ్యులకు బరోసాగా ఉంటామని అన్నారు. యాదగిరి శ్రీ లక్ష్మీ నరసింహ స్వామి తాపీ, సెంట్రింగ్ సంఘం నూతన కమిటీ సభ్యులుగా కమిటీకి అధ్యక్షులుగా నాగపూరి శ్రీను, ఉపాధ్యక్షులుగా బండారి మల్లేష్ ప్రధాన కార్యదర్శి పబ్బాల రాజు కోశాధికారిగా పబ్బాల నర్సింహ సలహాదారుగా దొమ్మట సంజీవను ఏకగ్రీవంగా ఎన్నుకున్నారు. ఈ కార్యక్రమంలో కార్మికులు ముఖ్యర్ల సత్యనారా యణ, కంబాల జహంగీర్, పబ్బాల స్వామి, బద్రి సత్యం, నంద స్వామి, సారాసి ఉప్పలయ్య, వీరేశం, పారెల్లి నరేష్, మహేష్ 200మంది కార్మికులు పాల్గొన్నారు.

# షెడ్యూల్ కులాల కమిషనర్‌ను కలసిన కట్టెల శివ కుమార్

నల్గొండ టౌన్, మేజర్‌న్యూస్ : షెడ్యూల్ కులాల అభివృద్ధి శాఖ కమిషనర్ తెలంగాణ ప్రభుత్వం హైదరాబాద్ అడిషనల్ డైరెక్టర్ ఉమాదేవికి ఎస్సీ ఎస్టీ విద్యార్థి సంఘం తెలంగాణ రాష్ట్ర అధ్యక్షులు కట్టెల శివకుమార్ షెడ్యూల్ సంక్షేమ వసతి గృహ వార్డెన్లు హెచ్ డబ్ల్యు ఓ గత 10-12 సంవత్సరాల నుండి ఒకే చోట ఉండి జిల్లాలో పాతుకపోవడం జరిగింది. హెచ్‌డబ్లూ వార్డెన్లు షెడ్యూలు సంక్షేమ వసతిగృహ వార్డెన్లు వీరు ఒకే దగ్గర ఉండడం వలన వీరు డ్యూటీ సక్రమంగా నిర్వహించడం లేదువీరు డ్యూటీ సక్రమంగా నిర్వహించకపోగా వివిధ సంఘాలలో ఉండి సంఘ పదవులు అనుభవిస్తూ సంఘాలు అడ్డుపెట్టుకొని దొంగ ఫేక్ అనారోగ్య సర్టిఫికెట్లు సృష్టించికొని ప్రస్తుతం పని చేస్తున్న స్థానంలోనే ఉండాలని చూస్తున్నారు విద్యార్థులకు అందవలసిన నాణ్యమైన భోజనం వసతులు కల్పించకుండా వీరు విద్యార్థులకు అందవలసినవి ఇవ్వకుండా అక్రమ పద్ధతిలో అవినీతికి పాల్పడుతున్నారు కావున ప్రభుత్వ నియమ నిబంధనల ప్రకారం లాంగ్ స్టాండ్ అయిన ప్రతి ఒక్కరి ని ట్రాన్స్ఫర్ చేయగలరని విజ్ఞప్తి చేస్తున్నాం ఈ కార్యక్రమంలో ఎస్సీ ఎస్టీ విద్యార్థి సంఘం రాష్ట్ర అధ్యక్షులు కట్టెల శివకుమార్ ఓయూ రాష్ట్ర కార్యదర్శి బాకీ తరుణ్ సెంట్రల్ కమిటీ మెంబర్ కొండేటి నరేష్ కుమార్ అలంపల్లి కొండన్న రఘు పాల్గొన్నారు పాల్గొని వివరించారు.



# అంగన్వాడీ టీచర్స్, ఆయాల రిటైర్డ్‌మెంట్ బెనిఫిట్స్ పెంచాలి, సమ్మె కాలపు వేతనం ఇవ్వాలి

### ఆలేరు ఎమ్మెల్యే బీర్ల ఐలయ్య ఇంటి ముందు ధర్నాలో కల్లూరి మల్లేశం, సిఐటియు జిల్లా కార్యదర్శి డిమాండ్

యాదగిరిగుట్ట, మేజర్‌న్యూస్ : అంగన్వాడి టీచర్లకు, ఆయాలకు సమ్మె సందర్భంగా ప్రభుత్వమిచ్చిన హామీని అమలు చేయాలని ఆలేరు ఎమ్మెల్యే బీర్ల ఐలయ్య ఇంటిముందు దర్నాలో సిఐటియు జిల్లా కార్యదర్శి కల్లూరి మల్లేశం డిమాండ్ చేశారు. సోమవారం రాష్ట్ర కమిటి పిలుపులో భాగంగా అంగన్వాడీ టీచర్స్ అండ్ హెల్పర్స్ యూనియన్ సిఐటియు ఆధ్వర్యంలో ఆలేరు ఎమ్మెల్యే బీర్ల ఐలయ్య ఇంటిముందు ధర్నా నిర్వహించడం జరిగింది. ఈ సందర్భంగా సిఐటియు జిల్లా కార్యదర్శి కల్లూరి మల్లేశం మాట్లాడుతూ అంగన్వాడి ఉద్యోగులు 24 రోజులుగా సమ్మె చేశారని అప్పటి ప్రభుత్వం మరియు అధికారులు చర్చలు జరిపి ఐదు లక్షల టీచర్స్‌కి రెండు లక్షలు అంగన్వాడీ ఆయాకి రిటైర్మెంట్ బెనిఫిట్స్ ఇవ్వాలని డిమాండ్స్ పెట్టగా రెండు లక్షల అంగన్వాడీ టీచర్లకు ఆయాకు లక్ష రూపాయలు ఇస్తామని హామీ ఇచ్చారని వాటిని నెరవేర్చాలని డిమాండ్ చేశారు. 65 సంవత్సరాల వరకు అంగన్వాడీ కేంద్రానికి సేవ చేసిన ఉద్యోగులకు కనీస గౌరవ మర్యాదలలో కూడిన రిటైర్మెంట్ బెనిఫిట్స్ పెంచి ఇవ్వాలని డిమాండ్ చేశారు. కానీ గత ప్రభుత్వం దొంగచాటుగా ఇచ్చిన జీవో నెంబర్ 10 ప్రకారం టీచర్లకు లక్ష, ఆయాలకు 50 వేలు ఇస్తామని టిఆర్ఎస్ విధానాన్ని అమలు చేస్తామని నేటి కాంగ్రెస్ ప్రభుత్వం చెప్తున్నదని ఇది సరైనది కాదని రిటైర్మెంట్ బెనిఫిట్స్ పెంచే వరకు పోరాటం కొనసాగుతుందని తెలియజేశారు. గతంలో అంగన్వాడిల సమ్మె సందర్భంగా ప్రస్తుత ముఖ్యమంత్రి, ప్రస్తుత ఎమ్మెల్యేలు హామీ ఇచ్చారని గుర్తు చేశారు. ఎమ్మెల్యే అందుబాటులో లేకపోవడంతో ఫోన్ ద్వారా మాట్లాడి రాష్ట్ర ముఖ్యమంత్రికి ఉత్తరం రాసి సమస్యల పరిష్కారం కోసం కృషిచేస్తానని హామీ ఇవ్వడం జరిగింది. అనంతరం ఎమ్మెల్యే పిఏ రమేష్‌కి వినతి పత్రం ఇవ్వడం జరిగింది. ఈ కార్యక్రమంలో అంగన్వాడీ టీచర్స్ అండ్ హెల్పర్స్ యూనియన్ జిల్లా కార్యదర్శి సిలువేరు రామకుమారి అంగన్వాడీ యూనియన్ నాయకులు రమ, శోభ,సునీత,మాధవి, ప్రమీల తదితరులు పాల్గొన్నారు.



## గగన్ మల్టీ స్పెషాలిటీ హాస్పిటల్లో రెండవసారి

# మోకాలు మార్పిడి చికిత్స విజయవంతం



చండూర్, మేజర్‌న్యూస్ ః మున్సిపాలిటీ కేంద్రంలో గల గగన్ మల్టీ స్పెషాలిటీ హాస్పిటల్లో రెండవసారి మోకాలు మార్పిడి చికిత్స విజయవంతంగా ఆర్థోపెడిక్ డాక్టర్ మల్లికార్జున్, ఆర్థోపెడిక్ డాక్టర్ ఉమా మహేష్, అనస్థిషియా డాక్టర్ నవీన్ కుమార్, డాక్లర్ల బృందంచే ఆపరేషన్ విజయవంతంగా పూర్తి చేశారు. మోకాలు మార్పిడి చికిత్స రెండవసారి విజయవంతంగా పూర్తి చేసిన గగన్ మల్టీ వెస్టీ హాస్పిటల్ బృందాన్ని అతి తక్కువ ఖర్చుతో మన పట్టణంలోనే ఆపరేషన్ చేసిన హాస్పిటల్ యాజమాన్య నిర్వహకులను పట్టణ ప్రజలు అభినందించారు. కనుక మోకాలు మార్పిడి చికిత్స అవసరమైన వారు తమ హాస్పిటల్‌కి వచ్చి అతి తక్కువ ఖర్చుతో మోకాలు మార్పిడి చికిత్స చేసుకోవచ్చని నిర్వాహకులు తెలిపారు.

# అక్రమ అరెస్టులతో ఉద్యమాన్ని ఆపలేరు

## డివైఎఫ్ఐ జిల్లా అధ్యక్షులు కాసాని కిషోర్



నడిగూడెం, మేజర్ న్యూస్: ప్రస్తుత నిర్వహిస్తున్న డీఎస్సీని నిరుద్యోగుల కోరిక మెరకు వాయిదా వేసి మెగా డీఎస్సీ నిర్వహించాలని డివైఎఫ్ఐ జిల్లా అధ్యక్షులు కాసాని కిషోర్ ప్రభుత్వాన్ని కోరారు. మండలంలో గ్రూప్సఅభ్యర్థుల కోసం డీఎస్సీ వాయిదా వేయాలని నిరసన చేస్తున్న విద్యార్థి యువజన సంఘాల నాయకులను పోలీసులు అక్రమంగా అరెస్టు చేసి అర్ధరాత్రి పోలీస్ స్టేషన్ కి తరలించటం సోషనీయమన్నారు. ఈ కార్యక్రమంలో టిఆర్ఎస్వి విద్యార్థి సంఘం నాయకులు మేకల వీరబాబు, డివైఎఫ్ఐ మండల అధ్యక్షులు జమ్మి ఎల్లయ్య, డివైఎఫ్ఐ మండల నాయకులు నోసిన అంజి, ఎస్ఎఫ్ఐ నాయకులు కామల్ల ప్రవీణ్, గోలి త్రీనేష్ ఉన్నారు.

# పారిశుద్ధ్య పనుల పై నిర్లక్ష్యం తగదు

నడిగూడెం, మేజర్ న్యూస్ : గ్రామాల్లో పారిశుద్ధ్య పనులు పై నిర్లక్ష్యం తగదని జిల్లా వైద్యాధికారి కోటా చలం అన్నారు. విషజ్వరాలతో బాధపడుతున్న మండలంలోని తెల్లబెల్లి గ్రామంలోని వీధులన్నీ పరిశీలించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ గ్రామంలోని వీధులన్నీ పరిశీలించారు. గ్రామంలోని అన్ని కాలనీల యందు మురుగు నీరు నిల్వ ఉండకుండా జాగ్రత్తలు తీసుకోవాలని, డ్రైనేజీలు ఎప్పటికప్పుడు క్లీన్ చేయాలని సిబ్బందికి సూచించారు. పారిశుద్ధ్య పనులపై నిర్లక్ష్యం వహించరాదని హెచ్చరించారు. ఈ కార్యక్రమంలో ఎంపీడీవో సయ్యద్ ఇమామ్, డాక్టర్ లక్ష్మిప్రసన్న ఎంపీఓ దుర్గాప్రసాద్, పంచాయతీ కార్యదర్శి విజయలక్ష్మి, వైద్య సిబ్బంది గ్రామపంచాయతీ సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.



## మండల కేంద్రంలో మురికి కాల్వల్లో

# పేరుకుపోయిన చెత్తాచెదారాన్ని, చెట్లను తొలగించాలి

## సిపిఎం డిమాండ్




వలిగొండ, మేజర్‌న్యూస్ ః పట్టణ కేంద్రంలోన వెలువర్తి రోడ్డు నుండి పాత తహసిల్దార్ కార్యాలయం వెళ్లే దారిలో మురుగు కాలువలో పేరుకుపోయిన చెత్తాచెదారాన్ని కాల్వకు ఇరువైపులా పెరిగిన పిచ్చి చెట్లను తొలగించి ప్రజలు అనారోగ్యాలకు గురికాకుండా కాపాడాలని సిపిఎం మండల కార్యదర్శి సిర్పంగి స్వామి మండల కార్యదర్శివర్గ సభ్యులు రైర శ్రీనివాస్‌లు డిమాండ్ చేశారు. గ్రామ పంచాయితీ కార్యదర్శి స్పందించి మురుగు కాల్వలను శుభ్రచేయించి బ్లీచింగ్ పౌడర్ చల్లాలని డిమాండ్ చేశారు. ఈ కార్యక్రమంలో సీపిఎం పట్టణ కార్యదర్శి గర్దాసు నరసింహ, నాయకులు కొండూరు సత్తయ్య, వేముల లక్ష్మయ్య, నరేందర్, కవిత, యాకమ్మ, సురేష్, పర్వీన్ తదితరులు పాల్గొన్నారు.

# స్వర్ణగిరి శ్రీ వెంకటేశ్వర స్వామిని ఉదయం 5 గంటలకు మేలుకొల్పు





భువనగిరి, మేజర్‌న్యూస్ఃకౌసల్య సుప్రజా రామ,పుర్వా సంధ్యా ప్రవర్తతే,ఉత్తిష్ట నరశార్దుల,కర్తవ్యం దైవ మాహ్నికం అంటు వేద పండితులు స్వరణగిరి శ్రీ వెంకటేశ్వర్వ స్వామిని ఉదయం 5 గంటలకు ప్రప్రధమ సేవ సుప్రభాత సేవను నిర్వహించారు. 6 గంటలకు స్వామి వారి ప్రదాన ఆలయంలో తోమాల సేవను ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా స్వామి వారికి ప్రత్యేక పూలతో ఆలంకరించారు. అనంతరం 7 గంటలకు వేద పండితులు తులసీదళాలు,పలురకాల పూలతో సహస్రనామార్చనను ఘనంగా నిర్వహించారు. స్వర్ణగిరుశుని నిత్య కళ్యాణోత్సవం ఉదయం 10గంటలకు నిర్వహించారు. వెంకటేశ్వర స్వామి రద్మావతి,ఆలివేలు మంగమ్మ కళ్యాణ మహోత్సవం వేలాధి భక్తుల మధ్య నిర్వహించారు.

# 8వేల కోట్ల స్కాలర్షిప్‌లను వేంటనే విడుదల చేయాలి

## – ఉప్పల శాంతి కుమార్




భువనగిరి మేజర్‌న్యూస్ఃతెలంగాణ రాష్ట్ర కాంగ్రేస్ ప్రభుత్వం తెలంగాణ రాష్ట్ర విద్యార్దుల కు చెల్లించాల్సిన పెండింగ్ స్కాలర్షిప్‌లు సుమా రుగా 8 వేల కోట్లను వెంటనే విడుదల చేయాలని ఏఐఎస్ఎస్ఎఫ్ జిల్లా కార్యదర్శి ఉప్పల శాంతి కుమార్ డిమాండ్ చేసారు. అఖిల భారత విద్యర్థి సమఖ్య తెలంగాణ రాష్ట్ర కౌన్సిల్ ఆద్వర్యంలో రాష్ట్ర సచివాలయ ముట్టడికి ఇచ్చిన పిలుపులో భాగంగా సోమవారం ఉదయం 6 గంటలకు భువనగిరి నుండి బయలుదేరిన ఏఐఎస్ఎస్ఎఫ్ జిల్లా కార్యదర్శి ఉప్పల శాంతి కుమార్,చెరుకు శిరాజ్‌లను ముందస్తుగా ఆరెస్టు చేసి అడ్డగూడూరు స్టేషన్‌కు తరలించారు పోలీసులు. ఈ సందర్భంగా శాంతి కుమార్ మాటలాడుతు రాష్ట్ర వ్యాప్తంగా పెండింగ్‌లో ఉన్న విద్యార్దుల స్కాలర్షిప్‌లను విడుదల చేసి విద్యార్దులను ఆదుకోవాలని కోరారు. ముఖ్యమంగా స్కాలర్షిప్‌లను విడుదల చేయక పోవడంతో ప్రైవేట్ కళాశాలలు విద్యార్దులకు సర్టిఫికెట్స్‌ను ఇవ్వ నానా ఇబ్బందులకు గురి చేస్తున్నారని తెల్పారు. కాబట్టి నూతన కాంగ్రేస్ ప్రభుత్వం విద్యార్దుల సమస్యలను పరిష్కరించాలని కోరారు.

# మృతుల కుటుంబాలకు ఆర్థిక సాయం అందించిన చైర్మన్ వెన్‌రెడ్డి రాజు



చౌటుప్పల్, మేజర్‌న్యూస్ ః పట్టణంలోని 16వ వార్డుకు చెందిన కోట్ల వెంకయ్య మరణించడంతో విషయంను తెలుసుకున్న మున్సిపాల్ చైర్మన్ వెన్ రెడ్డి రాజు వారి కుటుంబ సభ్యులకు తన వంతుగా ఆర్దిక సహయంరు అందించి ,వారి కుటుంబంనకు మనోధైర్యంను అందించారు. కోట్ల వెంకయ్య మృతదేహంపై పుష్పగుచ్చం ఉంచి ఘనంగా నివాళ్ళులు అర్పించారు. ఈ కార్యక్రమములో ఆవుల యేసు,ఎండి అన్ను బాయ్,ఎండి ఖలీల్,ఎండి యేజాన్,చిలువేరు శ్రీశైలం,మైలారం రాఘవేందర్,రాకేష్‌రెడ్డి,వీరమల్ల యాదయ్య,సత్తయ్య పాల్గొన్నారు.

చౌటుప్పల్ 19వ వార్డుకు చెందిన ఆనమోని గోవింద్ తండ్రి ఆనమోని సత్తయ్య మరణించడంతో చౌటుప్పల్ మున్సిపాలిటి చైర్మన్ వెన్‌రెడ్డి రాజు పూష్పగుచ్చం ఉంచి ఘనంగా నివాళ్ళులు అర్పించారు. వారి కుటుంబ సభ్యులకు మనోధైర్యంను ఇచ్చారు. కుటుంబంనకు అండగా ఉంటానని తెల్పారు. వీరి వెంట బొడిగె బాలకృష్ణ,గోపిక అంజయ్య,వర్కాల రాము,బొంగు గణేష్ పాల్గొన్నారు.



# నాయకుడు కాదు..సేవకుడు..

## నర్సింగు మురళీధర్‌గౌడ్...



కనగల్,మేజర్‌న్యూస్ః మండల కేంద్రానికి చెందిన కాంగ్రెస్ నాయకుడు నర్సింగు మురళీధర్‌గౌడ్ సేవ దృక్పధంతో కనగల్ హైస్కూల్‌కు, సుమారు30 ట్రిప్పుల టిప్పర్ల మట్టిని ఆటల కొరకు తరలించి విద్యార్థులకు ఆట స్థలంను ఏర్పాటు చేసారు. మంచినీటి సౌకర్యర్థం రూ.30వేల విలువగల బోరు మోటారును,ట్యాపుల నిర్మాణం గావించాడు. కనగల్‌లో ఉన్న ప్రాధమిక ఆర్యో కేంద్రంలో రోగుల సౌకార్యర్థం రూ.10వేల విలువగల 6 సీలింగ్ ప్యాన్లు బహుకరించారు.అదే విదంగా ఆనారోగ్యంతో, హఠాత్తుగా మృతి చెందిన కుటుంబాలకు సైతం కుటుంబానికి రూ.10వేల చొప్పు అందజేస్తు పలువురి మన్మనలను పొందుతూ ఆయన సేవలను పలువు కొనియాడారు. మురళీధర్‌గౌడ్ నాయకుడు కాదు సేవకుదుని గ్రామస్తులచే గుర్తించబడ్డాడు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ గ్రామ అభివృద్ధికి తన వంతు సహాయ సాకరాలు ఎప్పటికి ఉంటాయన్నారు. ఇలాంటి మరిన్ని అభివృద్ధి కార్యక్రమాలను ఏర్పాటు చేస్తానన్నారు. కార్యక్రమంలో ఉపాద్యాయులు కుంభం నర్సిరెడ్డి,ఆరూరి జానయ్య, నాయకులు కొంపల్లి శంకర్,పందుల వెంకన్న,నక్క నరహరి,బూర్గు శ్రవన్,రాయల శ్రవన్‌కుమార్ తదితరులు పాల్గోన్నారు.

# మొరిలను శుభ్రం చేయించిన కౌన్సిలర్ పంగరెక్క స్వామి



భువనగిరి మేజర్‌న్యూస్ః భువనగిరి మున్సిపాల్ పరిదిలోని 8వ వార్డు కౌన్సిలర్ పంగరెక్క స్వామి ముందు జాగ్రత్త సందర్భంగా వచ్చు సీజలన్ వ్యాదులను దృష్టిలో ఉంచుకుని తన వార్డులోని అన్ని కాలనీలలో మురికి కాలువలను శుభ్రం చేయించడం,చెత్తచెదారంను క్లీన్ చేయించడం,ప్రతి రోజు ఉదయ కాలమే వార్డును కలయి తిరిగి వార్డులో నెలకోన్న సమస్యలను తెలుసుకుని పరిష్కరించడం జరుగుతుంది. అందులో భాగంగా సోమవారం జంఖన్నగూడె కాలనీలోని మొరిలను శుభ్రం చేయించడం జరిగినదని తెల్పారు.ఈ కార్యక్రమములో జగన్,నర్సింగ్‌రావు తదితరులు పాల్గోన్నారు.

# ప్రభుత్వం అవలంబిస్తున్న విద్యావ్యతిరేక విధానాలపై పోరాడాలి

## – కల్లూరి మల్లేశం

భువనగిరి, మేజర్‌న్యూస్ ః మూఢనమ్మకాలపై వ్యతిరుఖంగా చశాస్త్రీయ విద్యా విధానంపై విద్యార్థులు పోరాడాలి అని ఎస్ఎఫ్ఐ మాజీ రాష్ట్ర అధ్యక్షులు కల్లూరి మల్లేశం అన్నారు.భువనగిరి పట్టణంలోని వెన్నల కాలజీలో జరుగుతున్న రెండవ రోజు ఎస్ఎఫ్ఐ శిక్షణ తరగతులలో భాగంగా కల్లూరి మాల్లేశం పాల్గోని క్లాసులు భోధించారు. అనంతరం మాటలాడుతు విద్యార్దులకు మూఢనమ్మకాలు విడనాడాలని, మూడ నమ్మకాలకు వ్యతిరేకంగా విద్యార్దులు పోరాడాలని,దేశ ప్రజలకు శాస్త్రీయమైన విధ్యా విధానంపై ,నీట్ లీకేజీ కేంద్ర ప్రభుత్వం లక్షలాది మంది విద్యార్దుల జీవితాలను నాశనం చేసినాయని,లీకేజీకి పాల్పడిన వారికి వెంటనే శిక్షించి నీట్ పరీక్షను మరల నిర్వహించాలని ప్రభుత్వాన్ని డిమాండ్ చేసారు.ఈ కార్యక్రమములో జిల్లా అధ్యక్షులు చింతల శివ,జిల్లా ఉపాధ్యక్షులు నాగరాజు, నరేష్, ఈర్ల రాహుల్, జిల్లా కమీటి సభ్యులు శ్రీనివాస్, ఉదయ్, జగన్,కార్తీక్,నరేందర్ పాల్గోన్నారు.




# నక్షబాటను ఆక్రమించిన వారిపై బాధిత రైతులు కలెక్టర్‌కు ఫిర్యాదు

## తుర్కపల్లి తహశీల్దార్‌ను సమస్య పరిష్కరించాలని ఆదేశించిన కలెక్టర్



తుర్కపల్లి, మేజర్‌న్యూస్ ః మండలంలోని ఇబ్రహీంపూర్ గ్రామ రెవిన్యూలోని సర్వే నెం. 105,106లో ఉన్న రైతులు వారి భూమిలోకి పోవడానికి గ్రామ ప్రభుత్వ నక్షబాటను ఆక్రమించిన వారిపై చర్యలు తీసుకోవాలని గ్రీవెన్స్‌డే రోజున జిల్లా కలెక్టర్‌కు బాధిత రైతులు అన్నం ఇంద్రారెడ్డి, గుజ్జుక సాయి కుమార్, గుజ్జుక మహేష్‌లు సోమవారం కలెక్టర్‌కు ఫిర్యాదు చేశారు. ఈ సందర్భంగా కలెక్టర్ స్పందిస్తూ తక్షణమే మండల తహశీల్దార్‌కి ఫోన్ చేసి ఈ సమస్యను ప్రస్తావిస్తూ బాధ్యులపై చట్టపరమైన చర్యలు తీసుకొని బాధితులకు న్యాయం జరిగేలా చూడాలని ఆదేశించినట్లు తెలిపారు. ప్రభుత్వ భూములైన నక్ష బాలను కబ్జాచేసి తమ భూముల్లోకి పోనియకుండా అన్యాయం చేస్తున్న వారిపై విచారణ జరిపి అట్టి బాధ్యులపై చట్టరీత్యా చర్యలు తీసుకొని తమకు న్యాయం చేయాలని బాధిత రైతులు కోరారు.

# సిపిఎం పోరుబాట

## – మాటూరి బాలరాజు



భువనగిరి మేజర్‌న్యూస్ ః సిపిఎం నిర్వహిస్తున్న పోరుబాట కార్యక్రమములో భాగంగా సోమవారం మండల సిపిఎం కమీటి ఆద్వర్యంలో మండల పరిదిలోని నమాత్ పల్లి గ్రామములో నిర్వహించారు. ఈ సందర్భంగా సిపిఎం జిల్లా కార్యవర్గ సభ్యులు మాటూరి బాలరాజు,దయ్యాల నరసింహ మాటలాడుతు నమాత్ పల్లి గ్రామములో ఎస్సీ కాలనీలో ద్వంసమైన అంతర్గత సీసీ రోడ్లు,నమాత్ పల్లి నుండి తుక్కాపుర్ కు బీటి రోడ్డు వేయాలని ప్రభుత్వాన్ని డిమాండ్ చేసారు.ఎస్సీ కాలనీలో గత 25 సంవత్సరాల క్రితం నిర్మించిన సీసీ రోడ్డు పూర్తిగా పాడైపోయినదని తెల్పారు.వెంటనే మరమత్తులు చేయాలని కోరారు.కోళ్లఫారంల కోళ్ల వ్యవర్దాలను కుక్కలు తీని మనుషలను, పశువులపై దాడి చేస్తున్నాయని తెల్పారు.గ్రామములో వర్షాకాలం కావడంతో దోమలు రాకుండ ముందు జాగ్రత్తలో భాగంగా మందులను పిచికారి చేయాలని అన్నారు.ప్రజా సమస్యలపై త్వరలో స్దానిక ఎంఆర్ఓ కార్యలయ ముట్టడి కార్యక్రమమును జయప్రదం చయాలని కోరారు.ఈ కార్యక్రమములో ఎల్లంల వెంకటేశ్,జిట్టా అంజిరెడ్డి,సుప్పంగ ప్రకాశ్,బత్తిని దానయ్య, కిష్టయ్య, ముత్యం ప్రకాశ్ పాల్గోన్నారు.

# సాయిగౌడ్‌ను పరామార్శించిన మాజీ ఎమ్మెల్యే



ఆత్మకూర్(ఎం) మేజర్‌న్యూస్ ః మండల బీఆర్ఎస్ పార్టీ ఆధ్యక్షులు బి.సుందర్ గౌడ్ బావమర్ది మద్దెల సాయి గౌడ్ గత ఐదురోజుల క్రితం రోడ్డు ప్రమాదంలో తీవ్రంగా గాయపడడంతో హైద్రాబాద్‌లోని పవన్ సాయి ఆసుపత్రిలో చికిత్స పోందుతున్న సందర్భంగా సోమవారం ఆలేరు మాజీ ఎమ్మెల్యే ,బీఆర్ఎస్ రాష్ట్ర నాయకులు బూడిద బిక్షమయ్య గౌడ్ పరామార్శించినారు. సాయిగౌడ్ ఆరోగ్య పరిస్దితిని డాక్టర్లను అడిగి తెలుసుకున్నారు. అవసరమైతే మెరుగైన వైద్యం అందించాలని కోరారు.చందర్ గౌడ్‌కు ధైర్యం చెప్పారు.వీరితో పాటు శ్రీ సాయి సేవ సమితి అద్యక్షురాలు బిసు ధనలక్ష్మా చందర్ గౌడ్,సినీహీరో బిసు రణధీర్ గౌడ్, శ్రీనివాస్ కుటుంబ సభ్యులు పాల్గోన్నారు.

# డెంగ్యూ వచ్చిన విద్యార్థికి సూచనలు ఇచ్చిన కమీషనర్

మోత్కూర్ మేజర్ న్యూస్ః మోత్కూర్ మున్సిపల్ కేంద్రంలో డెంగ్యూ పాజిటీవ్ వచ్చిన విద్యార్థినిని మున్సిపల్ కమీషనర్ సి. శ్రీకాంత్ సోమవారం కలిసి తగు సూచనలు చేశారు. ఈ సందర్భంగా కమీషనర్ మాట్లాడుతూ పట్టణ ప్రజలు తమ పరిసరాలను పరిశుభ్రంగా ఉంచుకోవాలని కోరారు. అదేవిధంగా స్థానిక జెడ్పిహెచ్ఎస్ హైస్కూల్లో చదువుతున్న విద్యార్థికి డెంగ్యూ పాజిటివ్ రావడం వలన హైస్కూల్ పరిధిలో స్ప్రెయింగ్, శానిటేషన్ చేయించడం జరిగిందని తెలిపారు. ఈ కార్యక్రమంలో మున్సిపల్ సిబ్బంది పాల్గొన్నారు.

# అపరిచిత వ్యక్తుల పట్ల అప్రమత్తంగా ఉండాలి

మోత్కూర్ మేజర్ న్యూస్ః మోత్కూర్ పురపాలిక సంఘం కార్యాలయానికి సంబంధించి ఇంటి పన్నులు, నల్ల బిల్లులు, ట్రేడ్ లైసెన్సులు గాని చెల్లించమని అపరిచిత వ్యక్తుల నుండి ఫోన్ కాల్స్ వచ్చినట్లయితే అట్టి ఫోన్ కాల్స్‌కు స్పందించవద్దని మున్సిపల్ కమీషనర్ సి. శ్రీకాంత్ సోమవారం తెలిపారు. పన్నులు కట్టమని అపరిచిత వ్యక్తుల నుంచి ఫోన్ కాల్స్ వస్తున్నట్లు కార్యాలయం దృష్టికి వచ్చినట్లు తెలిపారు. అపరిచిత వ్యక్తులు ఫోన్ చేసి పన్నులు చెల్లింపు చేయుటకు డబ్బులు పంపమని కోరినచో మీరు డబ్బులు పంపి నష్టపోకూడదని మున్సిపల్ కమీషనర్ తెలిపారు. అప్రమత్తంగా ఉండాలని కోరారు.

# నేడు నేరేడుగొమ్ము కేజీబీవి ఎంపీ, ఎమ్మెల్యే చేతుల మీదుగా ప్రారంభోత్సవం

నేరేడుగొమ్ము, మేజర్‌న్యూస్ ః దేవరకొండ నియోజకవర్గంలోని నేరేడుగొమ్ము మండలంలో నూతనంగా నిర్మించిన కస్తుర్భాగాంధీ బాలికల పాఠశాల భవన ప్రారంభోత్సవానికి నల్గొండ ఎంపీ, దేవరకొండ ఎమ్మెల్యే విచ్చేయుచున్నారు. నల్గొండ ఎంపీ ఎన్నికల్లో కాంగ్రెస్ పార్టీ అభ్యర్థిగా కందూరు రఘువీర్ రెడ్డి భారీ మెజార్టీతో గెలుపొందిన తర్వాత మొట్టమొదటి సారిగా దేవరకొండ నియోజకవర్గంలోని నేరడుగొమ్ము మండల కేంద్రంలో నూతనంగా నిర్మించిన కస్తుర్భా గాంధీ బాలికల పాఠశాల భనవ ప్రారంభోత్సవానికి విచ్చేయుచున్నారు. కావున ప్రజాప్రతినిధులు, కాంగ్రెస్ పార్టీ నాయకులు, మిత్రపక్షాల నాయకులు, వివిధ అనుబంధ సంఘాల నాయకులు, పార్టీ శ్రేణులు అందరూ అధిక సంఖ్యలో హాజరై ఈ కార్యక్రమాన్ని విజయవంతం చేయాలని ఎమ్మెల్యే బాలు నాయక్ పార్టీ శ్రేణులకు తెలియజేశారు.

# ఘనంగా మొహర్రం వేడుకలు

నాగారం మేజర్ న్యూస్ః త్యాగానికి ప్రతీక అయిన మొహర్రం వేడుకలను సోమవారం మండల పరిధిలోని పస్తాల గ్రామంలో భక్తులు ఘనంగా జరుపుకున్నారు. ఈ సందర్భంగా భ క్తులు ఆదివారం రాత్రి చిన శరగత్ వేడుకను పురస్కరించుకొని పీర్ల కొట్టం ఎదుట భక్తులు అగ్నిగుండాన్ని ఏర్పాటు చేసి దానిచుట్టూ కోలాహలంగా అలావా ఆట ఆడారు. అనంతరం తెల్లవారు జాము నుంచి పీర్లను ఎత్తుకొని గ్రామంలో ఊరేగింపు కార్యక్రమాన్ని నిర్వహించగా, భక్తులు పీర్లకు కుడకలు దట్టిలు కట్టి తమ మొక్కలను తీర్చుకున్నారు. ఈ వేడుకలో భక్తుల, గ్రామస్తులు, తదితరులు పాల్గొన్నారు.

# నల్గొండ జిల్లా అధ్యక్షులుగా పసుపులేటి కృష్ణయ్య

నల్గొండ అర్బన్, మేజర్‌న్యూస్ ః నల్గొండ జిల్లా ఫోటో, వీడియో గ్రాఫర్స్ అసోసియేషన్ ఎన్నికల్లో భాగంగా సోమవారం పసుపులేటి కృష్ణయ్య ప్యానల్ అధ్యక్షులుగా పసుపులేటి కృష్ణయ్య, ప్రధాన కార్యదర్శిగా పుట్ట మోహన్ రెడ్డి, కోశాధికారిగా మేదరి భాస్కర్ నామినేషన్ చేశారు. నిర్ణీత సమయంలోపు కేవలం ఒకే ఒక నామినేషన్ పసుపులేటి కృష్ణయ్య నామినేషన్ రావడంతో ఎన్నికల కమిటీ నియమకాలు ప్రకారం వీరిని ఏకగ్రీవంగా ప్రకటిస్తూ ఎన్నికల కమిటీ నిర్ణయం తీసుకొని వారిని నియామక పత్రాన్ని అందజేశారు. నామినేషన్ ద్వారా ఏకగ్రీవంగా ఎన్నికైన వీరు ర్యాలీగా స్థానిక గడియారం సెంటర్లో టపాసులు పేల్చి స్వీట్లు పంచుకున్నారు. ఈ అవకాశాన్ని వినియోగించుకొని నల్గొండ జిల్లా ఫోటో, వీడియో గ్రాఫర్ల సంక్షేమానికి శక్తివంచన లేకుండా కృషి చేస్తానని జిల్లా ఫోటో భవన్ లక్ష్యంగా పనిచేస్తానని అధ్యక్షులు తెలిపారు. ఈ కార్యక్రమంలో ఎన్నికల కమిటీ సభ్యులు మరి ఏలియాస్ పున్న రామకృష్ణ, సందుపట్ల వేణుమాధవ్, గుమ్మడవెల్లి శ్రీనివాస్ సమడం జయరాం, ఏళ్ల బయన్న, మహమ్మద్ అస్లాం, మాజీ జిల్లా అధ్యక్షులు కొత్తపల్లి శ్రీమన్నారాయణ, మాజీ జిల్లా కోశాధికారి సంజీవ, వివిధ మండల అధ్యక్ష, కార్యదర్శి, కోశాధికారులు, జిల్లా ఫోటో గ్రాఫర్లు పాల్గొన్నారు.

సూర్య



# ప్రజావాణి ఫిర్యాదులను ఎప్పుడికప్పుడు పరిష్కరించాలి

## జిల్లా కలెక్టర్ సి. నారాయణ రెడ్డి



**ఉమ్మడి నల్గొండ జిల్లా బ్యూరో**
ప్రజావాణి ఫిర్యాదులను ఎప్పుడికప్పుడు పరిష్కరించాలని జిల్లా కలెక్టర్ సి.నారాయణ రెడ్డి ఆదేశించారు. ప్రజావాణి కార్యక్రమంలో భాగంగా సోమవారం జిల్లా కలెక్టర్ కార్యాలయంలో నిర్వహించిన ప్రజావాణి సందర్భంగా ఆయన ప్రజల వద్ద నుండి ఫిర్యాదులను స్వీకరించారు. ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ ఫిర్యాదులను ఒకటికి రెండుసార్లు చదివి ఫిర్యాదుదారులతో మాట్లాడి సమస్య తెలుసుకొని ఫిర్యాదుల పరిష్కారానికి చర్యలు తీసుకున్నారు. జిల్లా అధికారులను తన వద్దకు పిలిపించుకొని ఫిర్యాదులను పరిష్కారం అయ్యేలా చూశారు. ప్రజావాణి ఫిర్యాదులను అన్ని స్థాయిలలో ఎప్పటికప్పుడు పరిష్కరించేందుకు అధికారులు చర్యలు తీసుకోవాలన్నారు. ఎట్టి పరస్థితుల్లో ఫిర్యాదులు జాప్యం చేయకూడదని, మండల, గ్రామ స్థాయిలో సైతం ఇదే పద్ధతిని అనుసరిస్తే ప్రజలు ఫిర్యాదులు ఎప్పటికప్పుడు పరిష్కారం అవుతాయని, దానివల్ల ప్రజలకు మేలు కలుగుతుందని అన్నారు. కాగా సోమవారం 78 ఫిర్యాదులు రాగా వాటి లో ఎప్పటిలాగే వ్యక్తిగత సమస్యలు, భూసంబంధిత సమస్యలు, ఉపాధి, ఉద్యోగ అవకాశాలు, హాస్టల్ సీట్లు వంటివి ఉన్నాయి.స్థానిక సంస్థల అదనపు కలెక్టర్ టి. పూర్ణచంద్ర, అదనపు కలెక్టర్ జె. శ్రీనివాస్, జిల్లా రెవిన్యూ అధికారి డి. రాజ్యలక్ష్మి, స్పెషల్ కలెక్టర్ నటరాజ్, జిల్లా అధికారులు ప్రజల వద్ద నుండి ఫిర్యాదులను స్వీకరించారు.

# ప్రజావాణిని ప్రజలు సద్వినియోగం చేసుకోవాలి

## ఎంపీడీవో సుజాత



చింతపల్లి, మేజర్‌న్యూస్ : ప్రజావాణిని చింతపల్లి మండల ప్రజలు సద్వినియోగం చేసుకో వాలని ఎంపీడీవో సుజాత అన్నారు. సోమవారం చింతపల్లి మండల ప్రజా పరిషత్ కార్యాలయంలో వివిధ గ్రామాలకు చెందిన 33 దరఖాస్తు వచ్చినట్టు ఆమె తెలిపారు. రెవెన్యూ అధికారులు, మండల అధికారులు, వివిధ గ్రామాల ప్రజలు తదితరులు ఉన్నారు.

# యాదాద్రిలో స్వాతి నక్షత్ర పూజలు





యాదగిరి కొండ, మేజర్‌న్యూస్ : యాదాద్రి శ్రీలక్ష్మీ నరసింహ స్వామివారి ఆలయంలో స్వాతి నక్షత్రం సందర్భంగా స్వామివారికి అర్చకులు విశేష పూజలు జరిపారు. సోమవారం శ్రీ స్వామివారి జన్మ నక్షత్రమైన స్వాతి నక్షత్రం సందర్భంగా ఆలయంలో 108 కలశాలకు పాంచరాత్ర ఆగమ శాస్త్ర ప్రకారం శతఘటాభిషేక పూజలు నిర్వహించారు. కలశాలలోని వివిధ ఫల రసాలు, పంచామృతాలు ఫల జలములు, శుద్ధ జలంతో శ్రీ స్వామి, అమ్మవార్లను అభిషేకించారు. ఈ వేడుకల్లో ఆలయ అనువంశిక ధర్మకర్త నర్సింహమూర్తి, ఆలయ ప్రధాన ఆచార్యులు, వేద పండితులు ఆలయ అధికారులు పాల్గొన్నారు. అదేవిధంగా యాదాద్రి అనుబంధ పాతగుట్ట లక్ష్మీనరసింహస్వామి ఆలయంలో యధావిధిగా నిర్వహించారు.అంత ముందు సోమవారం స్వామి వారి జన్మ నక్షత్రం కావడంతో భక్తులు ,స్థానికులు ఉదయాన్నే స్వామివారి గిరి ప్రదక్షిణ చేపట్టారు.

# ఆయిల్ ఫాంతో ఆర్థిక అభివృద్ధి

## - జిల్లా ఉద్యాన శాఖ అధికారి తీగల నాగయ్య



పెన్‌పహాడ్, మేజర్‌న్యూస్ : ఆయిల్ ఫాం సాగుచేసి ఆర్థికంగా అభివృద్ధి పొందవచ్చని జిల్లా ఉద్యాన శాఖ అధికారి తీగల నాగయ్య అన్నారు. మండలంలోని పొట్లపహాడ్ గ్రామంలో ఆయిల్ ఫాం మెగా ప్లాంటేషన్ ప్రత్యేక డ్రైవ్ లో భాగంగా ఆయిల్ ఫాం మొక్కలను అదే గ్రామానికి చెందిన రైతు ఎగ్గడి యాదగిరి యొక్క ఐదెకరాల భూమి లో నాటే కార్యక్రమాన్ని ప్రారంభించారు. ఈ సందర్భంగా ఆయిల్ ఫాం సాగుపై రైతులకు అవగాహన కల్పిస్తు ఆయన మాట్లాడుతూ మార్కెట్లో డిమాండ్ ఉన్న అయిల్ పామ్ తోటలను ఆయిల్ పామ్ తోటనాటిన నాలుగవ సంవత్సరం నుంచి దిగుబడి ప్రారంభమవుతుందని తెలిపారు. ఆయిల్ పామ్ సాగు చేసే రైతులకు ప్రభుత్వం డ్రిప్పుకి, ఎరువులకి, అంతర పంటలకు రాయితీలు ఇస్తుందని తెలిపారు. బిందు సేద్యంపై ఎస్సీ, ఎస్టీ రైతులకు 100%, బీసీ సన్న చిన్న కారు రైతులకు 90% ఇతర కేటగిరి రైతులకు 80% రాయితీ కలదని తెలిపారు. ఎరువులు, అంతర పంటల యాజమాన్యానికి ఒక ఎకరానికి రూ.4200 చొప్పున మొదటి నాలుగు సంవత్సరాలు ప్రోత్సాహకం ఇవ్వబడుతుందని తెలిపారు. గత రెండు సంవత్సరాల్లో సాగు చేసిన 220 ఎకరాలకు గాను ఎకరానికి 4200 చొప్పున సంబంధిత రైతులఖాతాలో జమ చేయడం జరిగిందని తెలిపారు. నమ్మకమైన నీటి వసతి గల రైతులు లాభదాయకమైన ఆయిల్ పామ్ పంటను సాగు చేయాలి అని తెలిపారు. ఆయిల్ ఫాం సాగులో మొదటి నాలుగు సంవత్సరాల వరకు అంతర పంటలుగా ప్రస్తుతం మార్కెట్లో బాగా డిమాండ్ ఉన్న కూరగాయలను, బంతి, మిర్చి, ప్రత్తి, కందులు, పెసర్లు, వేరుశనగ, బొప్పాయి, అరటి వంటి పంటలను సాగు చేయాలని రైతులకు సూచించారు. అంతర పంటగా పశుగ్రాసాలను కూడా పెంచి డైరీ ఫార్మ్ నడిపించుకోవచ్చన్నారు. గొర్రెల, మేకల పెంపకం కూడా చేపట్టవచ్చని, నాటు కోళ్లు కూడా పెంచుకోవచ్చన్నారు. ఈ కార్యక్రమంలో నియోజకవర్గ ఉద్యాన అధికారి కన్న జగన్, మండలం వ్యవసాయ అధికారి కృష్ణ సందీప్, పతంజలి ఆయిల్ పామ్ కంపేనీ జిల్లా మేనేజర్ హరీష్, డివిజన్ మేనేజర్ శశి కుమార్, ఏఈఓ సుష్మ, ఫీల్డ్ అసిస్టెంట్ లక్ష్మీనారాయణ, రైతులు తూముల ఇంద్రసేనారెడ్డి, నవీన్, జగన్ రెడ్డి పాల్గొన్నారు.

# ఎమ్మెల్యే కోమటిరెడ్డి రాజగోపాల్‌రెడ్డి సహకారంతో పట్టణంను అన్ని రంగాలలో అబివృద్ది చేస్తా

## – మున్సిపాల్ చైర్మన్ వెన్‌రెడ్డి రాజు



చౌటుప్పల్ మేజర్‌న్యూస్ఃమునుగొడు ఎమ్మెల్యే కోమటిరెడ్డి రాజగోపాల్‌రెడ్డి సహకారంతో చౌటుప్పల్ మున్సిపాలిటిని అన్ని రంగాలలో అబివృది పరస్తానని మున్సిపాల్ చైర్మన్ వెన్‌రెడ్డి రాజు తెల్పారు. సోమవారం పట్టణ కేంద్రంలోని బంగారిగడ్డ 20వ వార్డులో అంగన్‌వాఢీ కేంద్రంను ప్రారంబించి,"అమ్మ మాట-అంగన్‌వాఢీ బాట"కార్యక్రమమును లాంచనంగా ప్రారంబించారు. అనంతరం వెన్‌రెడ్డి రాజు మాటలాడుతు చౌటుప్పల్ పట్టణంను అన్ని రంగాలలో ముందుకు తీసుకుపోతున్నామని తెల్పారు.అన్ని వార్డులను అబివృద్ది చేయడంతో పాటు వలిగొండ రోడ్డు,చిన్నకొండూరు రోడ్డు,ప్రతి వార్డులో సీసీ రోడ్లు,నూతనంగా మోరీలను ఏర్పాటు చేయడం చేస్తామని, ప్రజలకు ఏలాంటి సమస్యలు లేకుండ చేస్తామని తెల్పారు. ఈ కార్యక్రమ ములో మున్సిపాల్ కమీషనర్ వెంకటేశ్వర్ నాయక్, సిడిఎంఒ శైలజ,శోభారాణి,మున్సిపాల్ వైస్ చైర్మన్ బత్తుల శ్రీశైల్యం, కౌన్సిలర్ ఎండి బాషా షరీప్,దండ అరుణ్ కుమార్,బొడిగే బాలకృష్ణ,నాయకులు వార్డు అధ్యక్షులు ఉడుగు వెంకటేశ్,చిక్క నరసింహ,ఎండి చోటే బాబా, యేజాస్, ఆవుల యేసు తదితరులు పాల్గోన్నారు.

# ఎమ్మార్పీఎస్ రాష్ట్ర మహాసభను జయప్రదం చేయాలి

## రాష్ట్ర అధ్యక్షులు మేడి పాపయ్య మాదిగ

యాదగిరిగుట్ట, మేజర్‌న్యూస్ : ఈ నెల 19న యాదగిరిగుట్ట లక్ష్మీ పంక్షన్ హాల్లో జరుగబోయే ఎమ్మార్పీఎస్ రాష్ట్ర మహాసభను జయప్రదం చేయాలని రాష్ట్ర అధ్యక్షులు మేడి పాపయ్య మాదిగ పిలుపునిచ్చారు. ఆదివారం యాదగిరిగుట్ట మండల కేంద్రంలో లక్ష్మీ ఫంక్షన్ హాల్లో ఏర్పాటు చేసినరాష్ట్ర, జిల్లా ముఖ్య కార్యకర్తల సమావేశంలో పాల్గొని మాట్లాడారు. ఎస్సి వర్గీకరణ లక్ష్యంగా ఎమ్మార్పీఎస్ ముందుకు సాగుతున్న నేపథ్యంలో ఈ కార్యక్రమాన్ని పెద్ద ఎత్తున విజయవంతం చేయాలని ఎమ్మార్పీఎస్ నాయకులను ఆయన కోరారు. ఈ కార్యక్రమానికి స్థానిక ఎమ్మెల్యే, ప్రభుత్వ విప్ బీర్ల ఐలయ్య, ఎంపి చామల కిరణ్ కుమార్ రెడ్డి, మంత్రివర్యులు కోమటిరెడ్డి వెంకట రెడ్డిలను ఆహ్వానించబోతున్నట్లు వారు తెలిపారు. ఈ కార్యక్రమానికి మాదిగ, మాదిగ ఉపకులాల వారితో పాటు, మేధావులు, విద్యావంతులు, కళాకారులు, ఉద్యోగస్తులు, లాయర్లు, వివిధ రంగాల ప్రముఖులు హాజరు అవుతున్నారని చెప్పారు. ఈ కార్యక్రమంలో రాష్ట్ర వర్కింగ్ ప్రెసిడెంట్ పులిజాల గెలువయ్య, మంచాల యాదగిరి, జిల్లా అధ్యక్షులు కూరేళ్ల రమేష్ మాదిగ, లాయర్ అసోసియేషన్ రాష్ట్ర కన్వీనర్ డప్పు వీరస్వామి, బొట్ల శంకర్, భూషి మహేష్, చిరంజీవి, బొట్ల శ్రీనివాస్, బైరపాక నాగరాజు, క్యాసగల్ల రమేష్, సంగి స్వామి, గుర్రం మహేందర్, కుమార్ తదితరులు పాల్గొన్నారు. కార్యక్రమంలో ఎమ్మార్పీఎస్ రాష్ట్ర అధ్యక్షులు మేడి పాపయ్య మాదిగ నాయకత్వంలో పనిచేస్తానని, జాతి కోసం న్యాయబద్ధంగా పోరాటం చేస్తూ, ఎమ్మార్పీఎస్ సంఘాన్ని బలోపేతం చేసేందుకు తమ వంతు కృషి చేస్తూ సంఘం కోసం పాటుపడతానని బొట్ల శంకర్ మాదిగ తెలిపారు. అనంతరం ఎమ్మార్పీఎస్ రాష్ట్ర అధ్యక్షులు మేడి పాపయ్య మాదిగ కండువా కప్పి సంఘంలోకి ఆహ్వానించారు.

